# శుభోదయం

ప్రతీ అక్షరం..ప్రజా సమరం......!

WWW.SUBHODAYAMDAILY.COM

అమరావతి,హైదరాబాద్, సంపుటి : 02, సంచిక : 49, పేజిలు : 08, ఎడిటర్ : వి. శ్రీనివాసరావు (6281773157) గురువారం -08 - మే - 2025


## తొలిసారిగా మహిళా సైనికాధికారులతో బ్రీఫింగ్..




పాకిస్థాన్, పీఓకేలోని ఉగ్రవాద శిబిరాలపై దాడుల అనంతరం మీడియా సమావేశం

ఆర్మీ కల్నల్ సోఫియా ఖురేషి, ఎయిర్‌ఫోర్స్ వింగ్ కమాండర్ వ్యోమికా సింగ్ వివరాలు వెల్లడి

దేశ చరిత్రలో తొలిసారి మహిళా అధికారులు కీలక సైనిక చర్యపై బ్రీఫింగ్

'ఆపరేషన్ సింధూర్' పేరిట మహిళాశక్తికి ప్రాధాన్యం

## భారత్ దాడులతో పాకిస్థాన్‌లో తీవ్ర కలకలం



భారత్ వైమానిక దాడుల నేపథ్యంలో పాకిస్థాన్‌లో రెడ్ అలర్ట్

జాతినుద్దేశించి ప్రసంగం చేయనున్న ప్రధాని షెహబాజ్ షరీఫ్

జాతీయ భద్రతా కమిటీ సమావేశం

దాడుల్లో 26 మంది మృతి, 46 మందికి గాయాలైనట్లు పాక్ సైన్యం ప్రకటన

పహల్గామ్ ఉగ్రదాడికి ప్రతీకారంగా దాడులు జరిగినట్లు భారత వర్గాల కథనం

2లో

## ఆపరేషన్ సిందూర్ విజయవంతం కేబినెట్‌కు వివరించిన ప్రధాని మోదీ



'ఆపరేషన్ సిందూర్' పై కేబినెట్‌కు వివరించిన ప్రధాని మోదీ

సరిహద్దు ఆవల 9 ఉగ్రవాద శిబిరాలపై భారత దళాల దాడులు

పహల్గామ్ దాడికి ప్రతీకారంగా, ఉగ్ర నిర్మూలన లక్ష్యంగా చర్య

## పాక్ ఉగ్ర స్థావరాలపై దాడులు: 'ఆపరేషన్ సిందూర్'ను స్వాగతించిన నేతలు



పాకిస్థాన్‌లోని ఉగ్రవాద స్థావరాలపై భారత దాడులు 'ఆపరేషన్ సిందూర్'ను స్వాగతించిన రాజకీయ ప్రముఖులు

ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ, కేంద్ర మంత్రులు, తెలుగు రాష్ట్రాల నేతల హర్షం

హైదరాబాద్:పాకిస్థాన్‌లోనిఉగ్రవాద స్థావరాలపై భారత రక్షణ దళాలు దాడులు నిర్వహించాయన్న వార్తల నేపథ్యంలో దేశవ్యాప్తంగా పలువురు రాజకీయ ప్రముఖులు హర్షం వ్యక్తం చేశారు.

# భారత్‌కు సహనం నశించింది..
# పాక్‌కు లెక్క సరిచేసింది..!

ఆపరేషన్ సిందూర్‌లో భారత్ పాత లెక్కల్ని కూడా చాలా వరకు సరిచేసింది. భారత్‌లో ఉగ్ర కుట్రలు పన్నిన కేంద్రాలను ఎంచుకొని మరీ నేల మట్టం చేసింది.

న్యూఢిల్లీ : పహల్గాం ఉగ్రదాడితో భారత్‌కు సహనం నశించింది. ఆ ఉగ్రమూక అమాయకుల ప్రాణాలు తీయడమే కాక.. మీ ప్రధానికి వెళ్లి చెప్పండనడంతో ఇక వారిని ఏమాత్రం







ఉపేక్షించకూడదని నిర్ణయించుకొంది. పఠాన్ కోట్ నుంచి రియాసీ దాడి వంటి పెద్ద కుట్రలకు కేంద్రాలుగా నిలిచిన శిక్షణ శిబిరాలను మొత్తంగా నేలమట్టం చేసింది.

మసూద్ ఇల్లు.. జైషే ప్రధాన కేంద్రం..

బహవల్‌పూర్‌లోని మర్కజ్ సుబాన్. ఇది సరిహద్దుకు 100 కిలోమీటర్ల దూరంలో ఉంది. జైషే మహ్మద్‌కు దీనిని ఆపరేషనల్ హెడ్‌క్వార్టర్‌గా అభివర్ణిస్తారు. పుల్వామా దాడి సహా భారత్‌పై చాలా కుట్రలు ఇక్కడే పురుడు పోసుకున్నాయి.




## ఆపరేషన్ సిందూర్ విజయవంతం సైన్యానికి రాహుల్, ఖర్గే ప్రశంసలు

న్యూఢిల్లీ : పాకిస్థాన్, పాక్ ఆక్రమిత కశ్మీర్ (పీఓకే)లోని ఉగ్రవాద మౌలిక సదుపాయాలపై భారత సాయుధ బలగాలు చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్' విజయవంతమైంది. అత్యంత కచ్చితత్వంతో కూడిన ఈ సైనిక దాడిని కాంగ్రెస్ నాయకులు రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే ప్రశంసించారు. సాయుధ బలగాల ధైర్యసాహసాలను, కచ్చితమైన కార్యాచరణను వారు కొనియాడారు. 'ఆపరేషన్ సిందూర్' విజయవంతం కావడం పట్ల కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీ భారత సైన్యాన్ని అభినందించారు. "మన సాయుధ బలగాలను చూసి గర్విస్తున్నాను. జై హింద్!" అని ఆయన 'ఎక్స్'లో పోస్ట్ చేశారు. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే భారత సాయుధ బలగాలను ప్రశంసించారు. "పాకిస్థాన్, పీవోకేల నుంచి పుట్టుకొస్తున్న అన్ని రకాల ఉగ్రవాదంపై భారత్‌కు దృఢమైన జాతీయ విధానం ఉంది. పాకిస్థాన్, పీవోకేలలోని ఉగ్రవాద శిబిరాలపై దాడులు చేసిన మన భారత సాయుధ బలగాలను చూసి మేం గర్విస్తున్నాం. వారి దృఢ సంకల్పం, ధైర్యసాహసాలను అభినందిస్తున్నాం" అని ఖర్గే 'ఎక్స్' వేదికగా పేర్కొన్నారు.



## 'ఆపరేషన్ సిందూర్'పై అమిత్ షా ఫస్ట్ రియాక్షన్

న్యూఢిల్లీ : పహల్గామ్ ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత సాయుధ బలగాలు 'ఆపరేషన్ సిందూర్' పేరిట పాకిస్థాన్, పాక్ ఆక్రమిత కశ్మీర్ (పీవోకే)లోని ఉగ్రవాద శిబిరాలపై బుధవారం తెల్లవారుజామున మెరుపుదాడులు నిర్వహించాయి. ఈ చర్యతో ఇరు దేశాల మధ్య ఉద్రిక్తతలు ఒక్కసారిగా పెరిగాయి. కేంద్ర ప్రభుత్వం ఈ దాడులను

## కర్రెగుట్టల్లో భారీ ఎన్ కౌంటర్... 22 మంది మావోలు మృతి

హైదరాబాద్ : తెలంగాణ-ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల సరిహద్దు ప్రాంతమైన కర్రెగుట్టల్లో ఈ ఉదయం భద్రతా బలగాలు మరియు



మావోయిస్టుల మధ్య భీకరమైన ఎదురుకాల్పులు చోటుచేసుకున్నాయి. ఈ ఘటనలో ఇప్పటివరకు 22 మంది మావోయిస్టులుమరణించినట్లు అధికార వర్గాలు ప్రాథమికంగా వెల్లడించాయి. ప్రస్తుతం ఘటనా స్థలంలో కాల్పులు ఇంకా కొనసాగుతున్నాయని సమాచారం.

## ఉగ్ర స్థావరాలపై దాడి: సీఎం రేవంత్ రెడ్డి 'జైహింద్'

- పాక్‌లోని ఉగ్రవాద శిబిరాలపై భారత సైన్యం దాడి
- భారతీయుడిగా గర్వంగా ఉందన్న సీఎం

హైదరాబాద్ : పాకిస్థాన్ భూభాగంలోని ఉగ్రవాద శిబిరాలను లక్ష్యంగా చేసుకుని భారత సైనిక దళాలు చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్' పట్ల తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఒక భారతీయుడిగా తాను ఎంతో గర్వపడుతున్నానని అన్నారు. ఈ కీలక సమయంలో దేశ ప్రజలందరూ ఏకతాటిపై నిలిచి, జాతీయ ఐక్యతను ప్రదర్శించాలని పిలుపునిచ్చారు. ఈ మేరకు ముఖ్యమంత్రి తన అధికారిక 'ఎక్స్' ఖాతాలో 'జైహింద్' అంటూ తన స్పందనను తెలియజేశారు. 'ఆపరేషన్ సిందూర్' పరిణామాల నేపథ్యంలో రాష్ట్రంలో ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా



## ఉగ్రవాదులను అంతం చేయాల్సిందే... ఉగ్రవాద శిబిరాలపై దాడులు అనివార్యం: జగన్

- దేశ సార్వభౌమత్వాన్ని కాపాడుకోవడంముఖ్యమైన కర్తవ్యమన్న జగన్
- ఉగ్ర చర్యలను మన రక్షణ దళాలు తిప్పికొట్టాయని వ్యాఖ్య
- ఆపరేషన్ సిందూర్ అనివార్యమైన చర్య అన్న వైసీపీ అధినేత




అమరావతి : దేశ సార్వభౌమత్వాన్ని కాపాడేందుకు, ఉగ్రవాదుల దాడుల నుంచి పౌరులను రక్షించేందుకు చేపట్టే చర్యల్లో భాగంగా 'ఆపరేషన్ సిందూర్'

## వల్లభనేని వంశీకి మరోసారి నిరాశ... రిమాండ్ పొడిగింపు

అమరావతి : మాజీ శాసనసభ్యుడు వల్లభనేని వంశీకి మరోసారి నిరాశ ఎదురయింది. గన్నవరం టీడీపీ కార్యాలయంపై దాడి కేసులో ఆయన రిమాండ్ ను విజయవాడలోని సీఐడీ కోర్టు పొడిగించింది. ఈ కేసులో వంశీ రిమాండ్ గడువు ఈరోజుతో ముగిసింది. ఈ నేపథ్యంలో, పోలీసులు ఆయనను జిల్లా జైలు నుంచి తీసుకువచ్చి



విజయవాడలోని సీఐడీ కోర్టు ముందు హాజరుపరిచారు. విచారణ అనంతరం, వంశీకి మే 21వ తేదీ వరకు రిమాండ్ పొడిగిస్తూ న్యాయమూర్తి ఉత్తర్వులు జారీ చేశారు. దీనితో పోలీసులు ఆయనను తిరిగి జిల్లా జైలుకు తరలించారు. సత్యవర్ధన్ కిడ్నాప్ కేసుకు సంబంధించి నిన్న కూడా వంశీకి నిరాశే ఎదురైంది. ఈ కేసులో రిమాండ్ గడువు ముగియడంతో ఆయనను విజయవాడ ఎస్సీ, ఎస్టీ కోర్టులో ప్రవేశపెట్టగా, న్యాయస్థానం మే 13 వరకు రిమాండ్‌ను పొడిగించింది. ఈ కేసులో వంశీతో పాటు వెలినేని శివరామకృష్ణ ప్రసాద్, గంటా వీర్రాజు, నిమ్మ చలపతి, వేల్పూరు వంశీబాబులను కూడా అరెస్టు చేసి రిమాండ్‌కు పంపిన సంగతి విదితమే. నిన్న వీరందరి రిమాండ్ ముగియడంతో కోర్టులో హాజరుపర్చగా, వారందరికీ కూడా రిమాండ్ పొడిగిస్తూ ఉత్తర్వులు వెలువడ్డాయి. ఈ కేసుకు సంబంధించి పరారీలో ఉన్న మరికొంతమంది నిందితుల కోసం పోలీసులు గాలిస్తున్నారు.

# ఉగ్రవాదంపై పోరులో ప్రధాని మోదీకి అండగా ఉంటాం

### ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్

- ఉగ్రవాదాన్ని ఉపేక్షించేది లేదు, పాకిస్థాన్‌కు గుణపాఠం తప్పదు
- ప్రధాని మోదీ నిర్ణయాలకు సంపూర్ణ మద్దతు, చివరి ఉగ్రవాదిని ఏరివేసే వరకు అండ
- సోషల్ మీడియాలో దేశ వ్యతిరేక ప్రచారం చేస్తే కఠిన చర్యలు, సెలబ్రిటీలకూ హెచ్చరిక
- రాష్ట్రంలో దేశ వ్యతిరేక శక్తులపై ఉక్కుపాదం, డీజీపీకి పవన్ ఆదేశాలు
- ఏపీ తీరప్రాంత భద్రతపై అప్రమత్తత అవసరం, గత అనుభవాలు గుర్తుంచుకోవాలి



అమరావతి : దేశంలో ఉగ్రవాద కార్యకలాపాలను ఉపేక్షించేది లేదని, పాకిస్థాన్ ప్రేరేపిత ఉగ్రవాదానికి తగిన రీతిలో బుద్ధి చెప్పాల్సిన సమయం ఆసన్నమైందని ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. ఉగ్రవాదంపై పోరులో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తీసుకునే ప్రతి సాహసోపేత నిర్ణయానికి తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని ఆయన పునరుద్ఘాటించారు. తన నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన పలు కీలక అంశాలపై మాట్లాడారు. కశ్మీర్ భారతదేశంలో అంతర్భాగమన్నది కాదనలేని సత్యమని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు.

## 'ఆపరేషన్ సిందూర్' పై టీడీపీ నేతల హర్షం... వందేమాతరం నినాదాలతో మార్మోగిన పార్టీ ఆఫీసు




అమరావతి:పహల్గామ్ ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత ప్రభుత్వం చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్' ద్వారా తొమ్మిది ఉగ్రవాద స్థావరాలను ధ్వంసం చేయడం పట్ల తెలుగుదేశం పార్టీ నేతలు హర్షం వ్యక్తం చేశారు. ఉగ్రవాదంపై కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న కఠిన చర్యలకు తమ పార్టీ సంపూర్ణ మద్దతు ఇస్తుందని స్పష్టం చేశారు.

## దేవాదాయ శాఖ సమీక్షలో సీఎం చంద్రబాబు కీలక ఆదేశాలు



మరో 15 ముఖ్య ఆలయాల్లోనూ భక్తులందరికీ అన్నప్రసాదం అమలు చేయాలన్న సీఎం చంద్రబాబు ముఖ్య ఆలయాల అభివృద్ధి పనులు చేపట్టేందుకు మాస్టర్ ప్లాన్లు సిద్ధం చేయాలని ఆదేశం

## తొలిసారిగా మహిళా సైనికాధికారులతో బ్రీఫింగ్..




న్యూఢిల్లీ : జమ్మూ కశ్మీర్‌లోని పహల్గామ్, బైసరన్ అడవుల్లో 26 మంది అమాయకులను ఉగ్రవాదులు కాల్చి చంపిన ఘటనకు ప్రతీకారంగా, భారత సైన్యం పాకిస్థాన్ మరియు పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లోని ఉగ్రవాద శిబిరాలపై తెల్లవారుజామున దాడులు నిర్వహించింది. ఈ దాడులకు సంబంధించిన అధికారిక మీడియా సమావేశంలో ఇద్దరు మహిళా సైనికాధికారులు పాల్గొని వివరాలు వెల్లడించడం భారత సైనిక చరిత్రలోనే ఒక నూతన అధ్యాయనంగా నిలిచింది. ఆర్మీకి చెందిన కల్నల్ సోఫియా ఖురేషి, వాయుసేనకు చెందిన వింగ్ కమాండర్ వ్యోమికా సింగ్ ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ ఆపరేషన్‌కు 'ఆపరేషన్ సిందూర్' అని పేరు పెట్టడం కూడా మహిళా శక్తికి ఇస్తున్న ప్రాధాన్యతను సూచిస్తోంది. పహల్గామ్ ఘటనలో ఉగ్రవాదులు మహిళల కళ్లెదుటే వారి భర్తలను చంపారు. మహిళలను చంపకుడా వదిలిపెట్టి, భారత ప్రభుత్వానికి తమ సందేశాన్ని చేరవేయమని వ్యంగ్యంగా చెప్పారు. దీన్ని దృష్టిలో ఉంచుకునే... కేంద్ర ప్రభుత్వం ఇద్దరు మహిళా సైనికాధికారులతో మీడియా సమావేశం ఏర్పాటు చేసింది. దేశాన్ని బెదిరించే వారిని భారత మహిళలు వదిలిపెట్టరనే బలమైన సందేశాన్నిఈ మీడియా సమావేశం ద్వారా పంపింది. ఇద్దరు మహిళా అధికారులు ఎంతో ఆత్మవిశ్వాసంతో, అధికారికంగా మాట్లాడిన తీరు ఉగ్రవాదంపై పోరాడాలన్న దేశ సంకల్పాన్ని, పహల్గామ్ మారణకాండకు అన్ని విధాలా తగిన సమాధానాన్ని ప్రతిబింబించింది. ఉగ్రవాదులు మత ప్రాతిపదికన దేశాన్ని విభజించాలని చూశారని, ఈ ఇద్దరు అధికారులు భారత్ ప్రతీకారం గురించి ప్రపంచానికి వివరించడం, పాక్ గురించి అదనంగా ఒక్క మాట మాట్లాడకుండానే శక్తివంతమైన సందేశాన్ని పంపిందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. సాయుధ దళాలకు ప్రాతినిధ్యం వహించడానికి ఈ ఇద్దరు మహిళా అధికారులను ఉద్దేశపూర్వకంగా ఎంపిక చేయడం, భారతదేశ వ్యూహాత్మక కార్యాచరణలో భాగంగా కనిపిస్తోంది. దేశ ప్రతిస్పందనలో మహిళలు ముందంజలో ఉన్నారనే సందేశం స్పష్టంగా వెళ్లింది. ఇక, సోషల్ మీడియాలో అయితే ఈ ఇద్దరు మహిళా ఆపీసర్ల మీడియా సమావేశాన్ని వేనోళ్ల కీర్తిస్తున్నారు.

## భారత్ దాడులతో పాకిస్థాన్‌లో తీవ్ర కలకలం

న్యూఢిల్లీ : భారత వైమానిక దాడుల నేపథ్యంలో పాకిస్థాన్‌లో తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. దేశవ్యాప్తంగా రెడ్ అలర్ట్ ప్రకటించిన ప్రభుత్వం, ఎలాంటి అత్యవసర పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు సర్వసన్నద్ధంగా ఉంది. ఈ పరిణామాల నేపథ్యంలో పాకిస్థాన్ ప్రధానమంత్రి షెహబాజ్ షరీఫ్ మరికొన్ని గంటల్లో జాతినుద్దేశించి ప్రసంగించనున్నారు. దేశంలోని ప్రభుత్వ ఆసుపత్రులను అత్యవసర సేవల కోసం సిద్ధం చేశారు. దేశీయ, అంతర్జాతీయ విమాన సర్వీసులను కనీసం 24 నుంచి 36 గంటల పాటు నిలిపివేస్తున్నట్లు ప్రకటించారు. రాజధాని ఇస్లామాబాద్‌తో పాటు పంజాబ్ ప్రావిన్స్‌లోని అన్ని విద్యాసంస్థలకు సెలవులు ప్రకటించారు. సాయుధ బలగాలన్నీ అప్రమత్తంగా ఉండాలని ఆదేశాలు జారీ అయ్యాయి. మంగళవారం రాత్రి జరిగిన ఈ వైమానిక దాడుల్లో కనీసం 26 మంది మరణించారని, మరో 46 మంది గాయపడ్డారని పాకిస్థాన్ ఇంటర్-సర్వీసెస్ పబ్లిక్ రిలేషన్స్ (ఐఎస్‌పీఆర్) డైరెక్టర్ జనరల్ లెఫ్టినెంట్ జనరల్ అహ్మద్ షరీఫ్ చౌదరి తెలిపారు. పాకిస్థాన్ వెర్షన్ ప్రకారం ఆ దేశంలోని ఆరు వేర్వేరు ప్రాంతాలను లక్ష్యంగా చేసుకుని ఈ దాడులు జరిగాయి. వీటిలో పాకిస్థాన్‌లోని దక్షిణ పంజాబ్ ప్రావిన్స్‌లోని బహవల్‌పూర్ నగరానికి చెందిన అహ్మద్‌పూర్ షర్కియా ప్రాంతంలోని మసీదు సుభానల్లా కూడా ఉంది. ఇది జైషే మహ్మద్ (జెఈఎం) చీఫ్ మౌలానా మసూద్ అజర్ రహస్య స్థావరమని ఆరోపణలున్నాయి. అలాగే, లష్కరే తోయిబా (ఎల్ఈటీ), జమాత్ ఉద్ దవా చీఫ్ హాఫీజ్ సయీద్‌కు చెందిన మురిద్కేలోని ప్రధాన కార్యాలయం, రహస్య స్థావరంతో పాటు ముజఫరాబాద్, కోట్లి, బాగ్ పట్టణాల్లోని ఇతర ప్రాంతాలపై కూడా పలు దాడులు జరిగినట్లు సమాచారం. బుధవారం మధ్యాహ్నం జాతినుద్దేశించి ప్రసంగించనున్న పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్, దేశంలో నెలకొన్న భద్రతా పరిస్థితిపై చర్చించేందుకు, భారత్‌పై భవిష్యత్ కార్యాచరణను రూపొందించేందుకు తన నివాసంలో జాతీయ భద్రతా కమిటీ (ఎన్ఎస్‌సీ) అత్యవసర సమావేశాన్ని ఏర్పాటు చేశారు.

## ఆపరేషన్ సిందూర్ విజయవంతం
## కేబినెట్‌కు వివరించిన ప్రధాని మోదీ

న్యూఢిల్లీ : భారత రక్షణ దళాలు చేపట్టిన "ఆపరేషన్ సిందూర్" వివరాలను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ బుధవారం కేంద్ర కేబినెట్‌కు తెలియజేశారు. ఈ ఆపరేషన్‌లో భాగంగా బుధవారం తెల్లవారుజామున సరిహద్దు అవతల ఉన్న తొమ్మిది ఉగ్రవాద శిబిరాలపై భారత దళాలు లక్షిత దాడులు నిర్వహించాయి. ఈ దాడులు ముందుగా నిర్దేశించుకున్న ప్రణాళిక ప్రకారమే, ఎటువంటి పొరపాట్లకు తావులేకుండా విజయవంతంగా పూర్తయ్యాయని ప్రధాని కేబినెట్‌కు తెలిపారు. ఏప్రిల్ 22న పహల్గామ్‌లో 26 మంది పౌరుల మృతికి కారణమైన ఉగ్రదాడికి ప్రతిస్పందనగా ఈ సైనిక చర్య చేపట్టినట్లు ప్రధాని వివరించారు. భారత త్రివిధ దళాలు (ఆర్మీ, నేవీ, ఎయిర్‌ఫోర్స్) అత్యంత సమన్వయంతో ఈ ఆపరేషన్‌ను నిర్వహించాయని, సాయుధ బలగాల వృత్తి నైపుణ్యం, దేశ భద్రత పట్ల వారి నిబద్ధత ప్రశంసనీయమని మోదీ కొనియాడినట్లు విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. ఉగ్రవాదంపై పోరులో ప్రధాని నాయకత్వానికి, సైన్యానికి కేబినెట్ మంత్రులు ఏకగ్రీవంగా మద్దతు పలికారు. "ఆపరేషన్ సిందూర్" అనే సంకేత నామంతో జరిగిన ఈ దాడులను ప్రధాని మోదీ స్వయంగా పర్యవేక్షించారు. పహల్గామ్ దాడిలో భర్తలను కోల్పోయిన మహిళలకు నివాళిగా ఈ ఆపరేషన్‌కు ఆ పేరు పెట్టినట్లు తెలిసింది. బుధవారం విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రితో కలిసి భారత సాయుధ దళాలకు చెందిన ఇద్దరు మహిళా అధికారులు, కల్నల్ సోఫియా ఖురేషి, వింగ్ కమాండర్ వ్యోమికా సింగ్ మీడియా సమావేశంలో పాల్గొన్నారు. బుధవారం తెల్లవారుజామున 1:05 నుంచి 1:30 గంటల మధ్య విశ్వసనీయ నిఘా సమాచారం ఆధారంగా ఈ దాడులు జరిపినట్లు వారు వెల్లడించారు. సరిహద్దు ఆవలి ఉగ్రవాద మౌలిక సదుపాయాలు, ఉగ్రవాదులను ప్రవేశపెట్టే లాంచ్‌ప్యాడ్‌లు, శిక్షణా కేంద్రాలను ధ్వంసం చేయడమే ఈ ఆపరేషన్ ప్రధాన లక్ష్యమని వారు స్పష్టం చేశారు.

## పాక్ ఉగ్ర స్థావరాలపై దాడులు
## 'ఆపరేషన్ సిందూర్'ను స్వాగతించిన నేతలు

హైదరాబాద్:పాకిస్థాన్‌లోనిఉగ్రవాద స్థావరాలపై భారత రక్షణ దళాలు దాడులు నిర్వహించాయన్న వార్తల నేపథ్యంలో దేశవ్యాప్తంగా పలువురు రాజకీయ ప్రముఖులు హర్షం వ్యక్తం చేశారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌కు చెందిన నాయకులు సైతం ఈ చర్యను స్వాగతిస్తూ, భారత సత్తాను చాటారని ప్రశంసించారు. పలువురు నేతలు ఈ దాడులను పహల్గామ్ ఉగ్రదాడికి సరైన ప్రతీకారమని అభిప్రాయపడ్డారు. ఎంఐఎం అధినేత, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ ఈ దాడులను స్వాగతిస్తూ 'ఎక్స్' వేదికగా స్పందించారు. "పాకిస్థాన్‌లోని ఉగ్రవాద రహస్య స్థావరాలపై మన రక్షణ దళాలు జరిపిన లక్షిత దాడులను నేను స్వాగతిస్తున్నాను. మరో పహల్గామ్ వంటి ఘటన పునరావృతం కాకుండా పాకిస్థాన్ కు గట్టి గుణపాఠం చెప్పాలి. పాకిస్థాన్ ఉగ్రవాద మౌలిక సదుపాయాలను ధ్వంసం చేయాలి," అని ఒవైసీ పేర్కొన్నారు. తన పోస్ట్‌ను ఆయన 'జై హింద్' నినాదంతో ముగించారు. కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి, తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు జి. కిషన్ రెడ్డి 'ఆపరేషన్ సిందూర్'ను ప్రశంసిస్తూ 'భారత్ మాతా కీ జై, హర్ హర్ మహాదేవ్, జై హింద్' అంటూ నినాదాలతో తన మద్దతు తెలిపారు. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కూడా పాకిస్థాన్‌పై జరిగిన ఈ దాడులను స్వాగతించారు. "'ఆపరేషన్ సిందూర్' – కచ్చితమైనది, కనికరం లేనిది, క్షమించరానిది. భారతదేశం దాడులు చేస్తే, అది వేగంగా, ఖచ్చితంగా ఉంటుంది. మన బలగాలు దెబ్బతీయాల్సిన చోట దెబ్బతీశాయి. పహల్గామ్ అమరవీరులకు ప్రతీకారం తీరింది. భారత్‌తో పెట్టుకుంటే మూల్యం చెల్లించాల్సిందే. మన వీర సైనికులను చూసి గర్విస్తున్నాను! మేరా భారత్ మహాన్, జై హింద్!" అని బండి సంజయ్ తన పోస్టులో పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 'ఆపరేషన్ సిందూర్'ను అభినందిస్తూ తన 'ఎక్స్' ఖాతాలో 'జై హింద్' అని పోస్ట్ చేశారు. కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కె. రామ్మోహన్ నాయుడు స్పందిస్తూ, "ఉగ్రవాదంపై ఏమాత్రం సహనం లేదు. భారత్ మాతా కీ జై" అని రాశారు. ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి కూడా పాకిస్థాన్‌లోని ఉగ్రవాద స్థావరాలను లక్ష్యంగా చేసుకుని జరిగిన 'ఆపరేషన్ సిందూర్'ను ప్రశంసించారు. "హేయమైన పహల్గామ్ ఉగ్రదాడికి ప్రతిస్పందనగా భారత రక్షణ దళాలు 'ఆపరేషన్ సిందూర్'ను ప్రారంభించాయి. ఇటువంటి సమయాల్లో, దేశ సార్వభౌమత్వాన్ని కాపాడటంలో, పౌరులను రక్షించడంలో దేశం యొక్క అచంచలమైన బలాన్ని ఇటువంటి అనివార్యమైన చర్యలు ప్రతిబింబిస్తాయి. మేమంతా మీకు అండగా ఉంటాం. జై హింద్," అని జగన్ మోహన్ రెడ్డి తన సందేశంలో తెలిపారు. భారత్ రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) నేత, మాజీ ఐపీఎస్ అధికారి ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ కూడా స్పందిస్తూ, "ఈరోజు తెల్లవారుజామున పాక్ ఆక్రమిత కశ్మీర్‌లో ఉగ్రవాద స్థావరాలను ధ్వంసం చేసిన భారత రక్షణ దళాలకు హృదయపూర్వక అభినందనలు. దేశం ప్రథమం, మిగతావన్నీ తర్వాతే. జై హింద్," అని పేర్కొన్నారు. ఈ విధంగా వివిధ పార్టీలకు చెందిన నేతలు దాడులను స్వాగతించడం దేశ సమైక్యతను సూచిస్తోందని పలువురు విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.


## ఆపరేషన్ సిందూర్ విజయవంతం సైన్యానికి రాహుల్, ఖర్గే ప్రశంసలు

మొదటి పేజి తరువాయి

పాకిస్థాన్, పీవోకేలలోని ఉగ్రవాద శిబిరాలపై దాడులు చేసిన మన భారత సాయుధ బలగాలను చూసి మేం గర్విస్తున్నాం. వారి దృఢ సంకల్పం, ధైర్యసాహసాలను అభినందిస్తున్నాం" అని ఖర్గే 'ఎక్స్' వేదికగా పేర్కొన్నారు. పహల్గామ్ ఉగ్రదాడి జరిగిన నాటి నుంచే, సరిహద్దు ఉగ్రవాదంపై ఎలాంటి కఠిన చర్యలు తీసుకోవడానికైనా భారత జాతీయ కాంగ్రెస్ సాయుధ బలగాలకు, ప్రభుత్వానికి అండగా నిలిచిందని ఆయన నొక్కిచెప్పారు. "ఈ తరుణంలో జాతీయ ఐక్యత, సంఘీభావం అత్యంత అవసరం. భారత జాతీయ కాంగ్రెస్ మన సాయుధ బలగాలతో ఉంది. గతంలో మా నాయకులు మార్గం చూపారు. మాకు జాతీయ ప్రయోజనాలే అత్యంత ముఖ్యం" అని ఖర్గే స్పష్టం చేశారు. బుధవారం తెల్లవారుజామున 'ఆపరేషన్ సిందూర్'ను భారత సైన్యం చేపట్టింది. ఇది ఒక ప్రణాళికాబద్ధమైన, సంయమనంతో కూడిన, దృఢమైన సైనిక ప్రతిస్పందన అని అధికారులు వర్ణించారు. జైషే మహమ్మద్, లష్కరే తోయిబా వంటి ఉగ్రవాద సంస్థలకు చెందిన తొమ్మిది అత్యంత కీలకమైన ఉగ్ర లక్ష్యాలను విజయవంతంగా ఛేదించినట్లు భారత ప్రభుత్వం వెల్లడించింది. ఈ ఆపరేషన్‌లో పౌరులకు గానీ, పాకిస్థాన్ సైనిక మౌలిక సదుపాయాలకు గానీ ఎలాంటి నష్టం వాటిల్లలేదని స్పష్టం చేసింది. ఏప్రిల్ 22న పహల్గామ్‌లో జరిగిన దారుణ ఉగ్రదాడిలో ఒక నేపాలీ జాతీయుడితో సహా 26 మంది పౌరులు మరణించిన ఘటనకు బాధ్యులైన వారిని జవాబుదారీగా చేయాలనే లక్ష్యంతో, పరిస్థితి మరింత ఉద్రిక్తంగా మారకుండా సంయమనం పాటిస్తూ భారత్ ఈ చర్యలు తీసుకుంది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, సీనియర్ అధికారులు రాత్రంతా ఈ ఆపరేషన్ పురోగతిని నిశితంగా పర్యవేక్షించారు.

# భారత్‌కు సహనం నశించింది.. పాక్‌కు లెక్క సరిచేసింది..!

మొదటి పేజి తరువాయి




పుల్వామా దాడి సహా భారత్‌పై చాలా కుట్రలు ఇక్కడే పురుడు పోసుకున్నాయి. మసూద్ అజార్ సన్నిహితులు ఈ కేంద్రం నుంచి ఆత్మాహుతి దాడులకు శిక్షణ ఇవ్వడం, ప్లానింగ్ వంటివి చేశారు. దీనిని జైషే చీఫ్ మసూద్ ఇంటిగా కూడా వినియోగిస్తాడు. ప్రస్తుతం జైషే నెంబర్-2గా ఉన్న ముఫ్తీ అబ్దుల్ రవూఫ్ అస్గర్, మౌలానా అమర్ ఇతరుల కుటుంబసభ్యులు కూడా దీనిలో ఉంటున్నారు. 600 మంది ఉగ్రవాదుల ఇళ్లు కూడా ఈ క్యాంపస్‌లోనే ఉన్నట్లు తెలుస్తోంది.

లష్కరే హెడ్‌క్వార్టర్.. ఇదో పెద్ద ఉగ్ర యూనివర్సిటీ..

మురిద్కేలోని మర్కాజ్ తోయిబా. సరిహద్దుకు 30 కిలోమీటర్ల దూరంలోని లష్కరే క్యాంపు కార్యాలయం ఇది. దాదాపు 82 ఎకరాల్లో ఏర్పాటు చేసిన ఉగ్ర క్యాంపస్ ఇది. ఇందులో మదర్సా, మార్కెట్ వంటివి కూడా ఉన్నాయి. ఉగ్రవాదాన్ని వ్యాప్తి చేయడంలో ఈ క్యాంపస్‌దే కీలక పాత్ర. ఇది లష్కరే హెడ్‌క్వార్టర్‌గా పనిచేస్తోంది. దాదాపు 1000 మంది వరకు ఇక్కడ ఉగ్ర శిక్షణ పొందుతున్నారు. దీని నిర్మాణానికి 2000 సంవత్సరంలో అల్‌ఖైదా అధినేత ఒసామా బిన్ లాడెన్ 10 మిలియన్ డాలర్లు డొనేషన్‌గా ఇచ్చాడు. 26/11 ఉగ్రదాడికి పాల్పడిన దుర్మార్గుల్లో ఒకడైన అజ్మల్ కసబ్‌కు ఇక్కడే ఇంటెలిజెన్స్ శిక్షణ ఇచ్చారు. ఈ దాడి కుట్రదారులు డేవిడ్ కోల్‌మన్ హెడ్లీ, తహవ్వూర్ రాణా ఈ కేంద్రాన్ని సందర్శించారు. లష్కరే సిద్ధాంతకర్తలు అమిర్ హమ్జా, అబ్దుల్ రెహ్మాన్ అబ్ది, జాఫర్ ఇక్బాల్ ఈ ప్రాంగణంలోనే నివాసం ఉంటున్నారు. లష్కరే చీఫ్ హాఫీజ్ సయీద్, జకీర్ రహ్మాన్ లఖ్వీలకు ఇక్కడ ఇళ్లు ఉన్నాయి.

సొరంగాల కేంద్రం..

తెహ్రా కలాన్‌లోని సర్జల్ క్యాంప్. జైషే మహ్మద్ ఉగ్ర స్థావరం ఇది. దీన్ని కూడా జమ్మూకశ్మీర్‌లోకి ఉగ్రవాదులను పంపించేందుకు ఉపయోగిస్తున్నారు. భారత్‌లోని సాంబా సెక్టర్‌కు కేవలం ఆరు కిలోమీటర్ల దూరంలో ఉంది. భారత్‌లోకి రహస్య సొరంగాలు తవ్వేందుకు ఇది కేంద్రంగా ఉంది. షకర్‌గర్ ప్రాంతాన్ని లష్కరే, జైషేలు సొరంగాల నెట్‌వర్క్‌గా మార్చేశాయి. భారత్‌లోకి ఆయుధాలు, మత్తు పదార్థాలు రవాణా చేసేందుకు ఇది ప్రధాన లాంచ్‌ప్యాడ్. ఇక్కడ కంట్రోల్ రూమ్ కూడా ఉంది. వీటిల్లో హిజ్బుల్ ముజాహిద్దీన్ రేడియో రిసీవర్లు, కమ్యూనికేషన్ సెంటర్లు ఉన్నాయి. జైషే కమాండర్లు ఇక్కడికి వచ్చి వెళుతుంటారు. ఖలిస్థాన్ టైగర్ ఫోర్స్‌కు ఇక్కడ పారా గ్లైడింగ్‌లో శిక్షణ కూడా ఇచ్చారు. పఠాన్ కోట్ ఎయిర్ బేస్‌పై దాడి చేసిన ఉగ్రవాదులకు జైషే కమాండర్ షాహిద్ లతీఫ్ ఇక్కడే బ్రెయిన్ వాష్ చేశాడు.

హిజ్బుల్ కీలక కేంద్రం..

సియల్‌కోట్‌లోని మెహ్మూనా జోయా క్యాంప్. అంతర్జాతీయ సరిహద్దుకు 15 కి.మీ. దూరంలో ఉన్న హిజ్బుల్ ముజాహిద్దీన్ శిబిరం ఇది. దీనికి చుట్టూ నివాస భవనాలు ఉన్నాయి. దీనికి మోహద్ ఇర్ఫాన్ ఖాన్ కమాండర్‌గా వ్యవహరిస్తున్నాడు. ఇతడు 1995లో జమ్మూలోని మౌలానా ఆజాద్ స్టేడియంలో వరుస పేలుళ్లకు పాల్పడ్డాడు. నాడు గవర్నర్ కేవీ కృష్ణారావు త్రుటిలో ఈ దాడుల నుంచి బయటపడ్డారు. ఈ ఉగ్ర స్థావరంలో దాదాపు 50 మంది ఉండేందుకు వీలుగా ఏర్పాట్లు ఉన్నాయి. ఎల్లప్పుడూ ఇక్కడ దాదాపు 20-25 మంది ఉంటారు.

లష్కరే లాంచ్ ప్యాడ్..

బర్నాలలోని మర్కాజ్ అహ్లే హదిత్ ఉగ్ర స్థావరం. ఇది లష్కరే తోయిబా ఉగ్ర క్యాంప్. పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని భింబెర్ జిల్లాలో ఉంది. ఇక్కడ 150 మందికి శిక్షణ ఇచ్చేందుకు ఏర్పాట్లు ఉన్నాయి. ఎప్పుడూ కనీసం 40 మంది ఉంటారు. ఈ కేంద్రాన్ని లష్కరే కమాండర్ ఖాసీం గుజ్జర్, అనాస్‌జరార్ నిర్వహిస్తున్నారు. పూంఛ్-రాజౌరి-రియాసీ సెక్టార్‌లోకి లష్కరే ఉగ్రవాదులు, ఆయుధాలను పంపించేందుకు దీన్ని వినియోగిస్తున్నట్లు సమాచారం.

జైషే ఆయుధాగారం..

కోట్లిలోని మర్కాజ్ అబ్బాస్ ఉగ్ర స్థావరం. నియంత్రణ రేఖకు 35 కి.మీ. దూరంలో ఈ క్యాంప్ ఉంది. కోట్లీ మిలిటరీ క్యాంప్‌నకు కేవలం రెండు కిలోమీటర్ల దూరంలో దీనిని నిర్వహించడం గమనార్హం. ఇక్కడ 125 మంది శిక్షణ ఇచ్చేలా ఏర్పాట్లు ఉన్నాయి. ఏ సమయంలోనైనా కనీసం 50 మంది ఉంటారు. హాఫీజ్ అబ్దుల్ షకూర్ అలియాస్ ఖారీజరార్ ఈ కేంద్రానికి హెడ్. జైషే వ్యవస్థాపక సభ్యుల్లో ఒకడు. గతంలో హర్కత్ ఉల్ ముజాహిద్దీన్‌లో పనిచేశాడు. 2016 నగ్రోటాలోని బాలెనీ ఆర్మీ క్యాంప్‌పై దాడిలో ఇతడి హస్తం ఉన్నట్లు ఎన్ఐఏ వెల్లడించింది. పఠాన్‌కోట్ ఉగ్రదాడి తర్వాత జైషే తన ఆయుధాలు, మందుగుండును దశాకా మర్కజ్ నుంచి తరలించి ఇక్కడ నిల్వ చేయడం మొదలుపెట్టింది. అవసరమైనప్పుడు షకూర్ స్వయంగా ఆయుధాలను తన వాహనంలో సియాల్‌కోట్‌కు తరలిస్తాడు. 2023 ఏప్రిల్ 20న పూంఛ్‌లో జరిగిన దాడులకు, జూన్ 24న బస్సులో ప్రయాణిస్తున్న అమాయక యాత్రికులపై దాడికి ఇక్కడి ఉగ్రవాదులే కారణం అని సమాచారం.

ఉగ్రవాదులకు పర్వత యుద్ధతంత్రంలో ఇక్కడే శిక్షణ..

కోట్లిలోని మస్కర్ రహీల్ షహీద్. పీఓకేలో హిజ్బుల్ ముజాహిదీన్‌కు చెందిన స్థావరం ఇది. దాదాపు 200 మందికి ఉగ్ర శిక్షణ ఇచ్చేలా దీనిని నిర్మించారు. ప్రస్తుతం అక్కడ 30 మంది వరకు ఉండొచ్చని అంచనా. తుపాకీల వినియోగం, శారీరక దృఢత్వంపై శిక్షణ ఇస్తారు. దీంతోపాటు బోర్డర్ యాక్షన్ టీమ్, స్నైపింగ్ టెక్నిక్‌లు కూడా నేర్పిస్తారు. ఉగ్ర విద్యార్థులను కొండల్లోకి తీసుకెళ్లి.. పర్వత యుద్ధ తంత్రాల్లో శిక్షణ ఇస్తారు. హిజ్బుల్ చీఫ్ సయ్యద్ సలాహుద్దీన్ దీనికి అధిపతి. అతడే కొత్త ఉగ్రవాదులకు ఇక్కడ స్వాగతం పలుకుతాడని పేరుంది. అంతేకాదు శిక్షణను కూడా అతడే పర్యవేక్షిస్తాడు.

'ఆపరేషన్ సిందూర్'.. పేరులోనే మొత్తం మెసేజ్..!

కొండల ప్రాంతంలో ఉండే ఈ క్యాంప్‌లో నాలుగు గదులు, బ్యారక్‌లు ఉన్నాయి. వీటిలో పెద్దఎత్తున ఆయుధాలు, మందుగుండు సామగ్రి ఉన్నట్లు సమాచారం. వీటితోపాటు ఉగ్రవాదులకు బ్రెయిన్ వాష్ చేసేందుకు అవసరమైన ప్రచార సామగ్రి పెద్దఎత్తున ఇక్కడ నిల్వ చేస్తారు.

లష్కరే శిక్షణ కేంద్రం..

ముజఫరాబాద్‌లోని షవాయ్ నాలా క్యాంప్. ఇది 2000 సంవత్సరం నుంచి పనిచేస్తోంది. దీనికి హుజైఫా బిన్ యెమెన్, బైత్ ఉల్ ముజాహిద్దీన్ అనే పేర్లు కూడా ఉన్నాయి. పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని తంగ్దర్ సెక్టార్‌లో సరిహద్దుకు 30 కిలోమీటర్ల పరిధిలో షవాయ్ లష్కరే క్యాంప్ ఉంది. ఈ ముఠాకు కీలకమైన క్యాంప్ ఇది. లష్కరే కమాండర్ అబు దుజానా దీనికి ఇన్‌ఛార్జి. పెద్దఎత్తున లష్కరే క్యాడర్ ఇక్కడ నివాసం ఉంటోంది. వీరిలో కమాండర్లు, శిక్షకులు ఉన్నారు. లష్కరేలో చేరిన వారిని ఇక్కడ తరచూ హాఫీజ్ సయీద్ వచ్చి ఆహ్వానం పలుకుతాడు. ఇక్కడ అత్యధికంగా 250 మందికి ట్రైనింగ్ ఇచ్చేలా ఏర్పాట్లు ఉన్నాయి. ఎప్పుడూ 50-100 మంది ఉంటారు. ఫిజికల్ శిక్షణతోపాటు.. జీపీఎస్ వాడటం, మ్యాప్ రీడింగ్, ఆయుధ వినియోగం, ప్రత్యేకమైన ఆయుధాల వాడకంపై శిక్షణ ఇస్తారు. పాక్ నిఘా సంస్థ ఐఎస్ఐ కార్యకలాపాలు కూడా ఇక్కడ చురుగ్గానే ఉంటాయి. వీరికి అవసరమైన ఆయుధాలను పాక్ సైన్యం సమకూరుస్తుంది. 26/11 ఉగ్ర దాడుల్లో పాల్గొన్న కసబ్ ఇక్కడ కూడా శిక్షణ పొందాడు.

పాక్ ఎస్ఎస్‌జీ కమాండోలతో ట్రైనింగ్..

ముజఫరాబాద్‌లోని సైద్నా బిలాల్ ఉగ్ర స్థావరం. పీఓకేలోని జైషే ప్రధాన కేంద్రాల్లో ఇది ఒకటి. ముఫ్తీ అస్గర్ ఖాన్ కశ్మీరీ దీనికి అధిపతి. భారత్ నుంచి పారిపోయిన.. ఆసిక్ నెంగ్రూ, జైషే కమాండర్ అబ్దుల్ జిహాదీలు కూడా ఈ క్యాంప్‌ను వాడుకొన్నారు. ముజఫరాబాద్ రెడ్‌ఫోర్ట్‌కు ఎదురుగా ఉంటుంది. ఇక్కడికి వచ్చేవారికి పాక్ ఎస్ఎస్‌జీ కమాండోలు శిక్షణ ఇస్తారు. జమ్మూకశ్మీర్‌లోకి ఉగ్రవాదులను తరలించేందుకు వీలుగా దీన్ని రవాణా క్యాంప్‌గా నిర్వహిస్తున్నారు. ఇక్కడ ఎప్పుడూ 50-100 మంది ఉగ్రవాదులు ఉంటారని సమాచారం.

## ఉగ్రవాదంపై పోరులో ప్రధాని మోదీకి అండగా ఉంటాం

మొదటి పేజి తరువాయి

కశ్మీర్ భారతదేశంలో అంతర్భాగమన్నది కాదనలేని సత్యమని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. ఉగ్రవాదులకు ఆశ్రయం కల్పిస్తున్న పాకిస్థాన్‌కు గట్టి గుణపాఠం చెప్పాలని, ఇది పూర్తిస్థాయి యుద్ధం కాకపోయినా, సుదీర్ఘకాలం కొనసాగే పోరాటమని ఆయన అభిప్రాయపడ్డారు. మన సైనిక, రక్షణ సిబ్బంది చేస్తున్న సేవలను ప్రశంసించిన పవన్, దేశ రక్షణ విషయంలో వారికి అండగా నిలవాల్సిన బాధ్యత ప్రతి పౌరుడిపైనా ఉందన్నారు. "గౌరవ ప్రధానమంత్రి మోదీ గారి నాయకత్వంలో, మీరు తీసుకునే ప్రతి నిర్ణయానికి, ప్రతి సాహసోపేత చర్యకు మేమంతా అండగా ఉంటాం" అని పవన్ కల్యాణ్ కేంద్ర ప్రభుత్వానికి, సైన్యానికి భరోసా ఇచ్చారు. సోషల్ మీడియాలో జరిగే దేశ వ్యతిరేక ప్రచారంపై ఆయన తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. "సోషల్ మీడియాలో ఏ విధమైన దేశ వ్యతిరేక ప్రచారం జరిగినా, దాన్ని తిప్పికొట్టాలి. అలాంటి వాటిని సంబంధిత సైబర్ క్రైమ్ విభాగాల దృష్టికి తీసుకెళ్లి కేసులు నమోదు చేయించాలి" అని ప్రజలకు పిలుపునిచ్చారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి ఎవరైనా దేశ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే, లేదా ఈ యుద్ధ వాతావరణానికి వ్యతిరేకంగా మాట్లాడితే కఠిన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర డీజీపీకి ఇప్పటికే సూచించినట్లు ఆయన వెల్లడించారు. "దేశం లోపలైనా, బయటి నుంచి అయినా దేశంపై జరిగే ఏ దాడిని అయినా తీవ్రంగా పరిగణిస్తాం" అని హెచ్చరించారు. సెలబ్రిటీలు, సోషల్ మీడియా ఇన్ఫ్లుయెన్సర్లు జాతీయ భద్రత, సైన్యం వంటి సున్నితమైన అంశాలపై అవగాహన లేకుండా వ్యాఖ్యలు చేయవద్దని పవన్ కల్యాణ్ హితవు పలికారు. బాధ్యతా రహితంగా మాట్లాడే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. "దేశ సరిహద్దులను ఎలా కాపాడుకోవాలో తెలియకుండా, సోషల్ మీడియాలో అనవసర వ్యాఖ్యలు చేయవద్దు. ఇది నా విజ్ఞప్తి" అని ఆయన అన్నారు. ఆంధ్రప్రదేశ్‌కు 974 కిలోమీటర్ల పొడవైన తీరప్రాంతం ఉందని, గతంలో విశాఖపట్నం తీరం వరకు పాకిస్థాన్ గజనీ సబ్‌మెరైన్ వచ్చిన ఘటనను గుర్తు చేస్తూ, తీరప్రాంత భద్రత విషయంలో అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని పవన్ నొక్కిచెప్పారు. "గత యుద్ధాల సమయంలో ఇలాంటి ఘటనలు జరిగాయి. కాబట్టి తీరప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలి" అని సూచించారు. ఉగ్రవాద దాడులపై కాంగ్రెస్ నేత మల్లికార్జున ఖర్గే చేసిన వ్యాఖ్యలను పవన్ కల్యాణ్ ప్రస్తావిస్తూ, దాడికి మూడు రోజుల ముందే సమాచారం ఉందని తెలిస్తే ఇన్నాళ్లూ ఎందుకు మౌనంగా ఉన్నారని ప్రశ్నించారు. "ఆ సమాచారం నిజంగానే ఉంటే, అప్పుడే మీడియా ముందు ఎందుకు వెల్లడించలేదు? కొంతకాలం తర్వాత, బాగా ఆలోచించి ఇప్పుడు ఎందుకు ఈ వ్యాఖ్యలు చేస్తున్నారు?" అని పవన్ నిలదీశారు. కాంగ్రెస్ నేతల వైఖరిలో స్పష్టత కొరవడిందని విమర్శించారు. ఉగ్రవాదాన్ని పూర్తిగా నిర్మూలించాల్సిన అవసరం ఉందని, ఇజ్రాయెల్ తరహాలో నిర్ణయాత్మక చర్యలు తీసుకోవడమే దీనికి మార్గమని పవన్ అభిప్రాయపడ్డారు. రోహింగ్యాల వలసల అంశాన్ని ప్రస్తావిస్తూ, మానవతా దృక్పథంతో వలసలను అర్థం చేసుకోవచ్చని, అయితే స్థానికుల ఉద్యోగాలు, వనరులపై ప్రభావం పడితే భవిష్యత్తులో సమస్యలు తలెత్తుతాయని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఉద్యమానికి దారితీసిన పరిస్థితులను ఆయన ఉదాహరణగా చూపారు. "ప్రతి దేశం తమ సరిహద్దులను కాపాడుకోవాలి, తమ పౌరుల అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వాలి. భారతదేశం అభివృద్ధి చెందుతోందని ఇతర దేశాలు తమ పౌరులను ఇక్కడికి పంపించడాన్ని మనం భరించలేం" అని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. దేశాన్ని నడిపేది రాజకీయ నాయకులే తప్ప సెలబ్రిటీలు కాదని, సెలబ్రిటీలకు అనవసర ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం లేదని పవన్ అన్నారు. దేశ సమస్యలు, క్షేత్రస్థాయి పరిస్థితులపై అవగాహన ఉన్న రాజకీయ నాయకులే దేశాన్ని నడిపిస్తారని ఆయన పేర్కొన్నారు. చివరి ఉగ్రవాదిని దేశం నుంచి ఏరివేసే వరకు ఈ పోరాటం కొనసాగుతుందని, ఈ విషయంలో తామంతా కేంద్ర ప్రభుత్వానికి అండగా ఉంటామని పవన్ కల్యాణ్ పునరుద్ఘాటించారు.

## దేవాదాయ శాఖ సమీక్షలో సీఎం చంద్రబాబు కీలక ఆదేశాలు

అమరావతి : ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిన్న దేవాదాయ శాఖపై నిర్వహించిన సమీక్షలో అధికారులకు పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్ర సచివాలయంలో దేవాదాయ శాఖ మంత్రి అనం రామనారాయణరెడ్డితో కలిసి ఆయన ఆ శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అన్ని నియోజకవర్గాల్లో కొత్త ఆలయాల నిర్మాణానికి టీటీడీ ఏర్పాటు చేస్తున్న బాలాజీ ఆలయ నిర్మాణ నిధి నుంచి సహాయం తీసుకోవాలని సూచించారు. ప్రధాన, ముఖ్య ఆలయాల్లో అభివృద్ధి పనులు చేపట్టేందుకు మాస్టర్ ప్లాన్‌లు సిద్ధం చేయాలని, అవి ఆగమశాస్త్రానికి అనుగుణంగా ఉండాలని ఆదేశించారు. రాబోయే రోజుల్లో మరో 15 ముఖ్య ఆలయాల్లో అన్నప్రసాద వితరణను అమలు చేయాలని చెప్పారు. దేవాలయాల భూములు ఆక్రమణలకు గురి కాకుండా చూడాలని, వాణిజ్య సంస్థలకు లీజుకు ఇచ్చేందుకు వీలుగా కమిటీని ఏర్పాటు చేసి సమగ్ర విధానాన్ని తీసుకురావాలని, తద్వారా వచ్చే ఆదాయాన్ని ఆయా ఆలయాల అభివృద్ధికి వినియోగించాలని ఆదేశించారు. ఆలయాల భూములను హోటళ్లకు లీజుకు ఇచ్చే సమయంలో శాకాహారం మాత్రమే ఉండేలా అనుమతులు ఇవ్వాలని చెప్పారు. ఇప్పటి వరకు రూ.50 వేలకు పైగా వార్షికాదాయం ఉన్న దేవాలయాల్లోనే సీసీ కెమెరాలు ఉన్నాయని, మరో 24,538 ఆలయాల్లో కూడా సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. దేవాదాయ శాఖలో దిగువ స్థాయి నుంచి పై స్థాయి వరకు ఉన్న ఖాళీలను భర్తీ చేయాలని సూచించారు. ఆలయాలకు కమిటీలను ఏర్పాటు చేసి ప్రతి చోట నిత్యం ధూపదీప నైవేద్యాలు జరిగేలా చూడాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు.

## ఉగ్రవాదులను అంతం చేయాల్సిందే...
## ఉగ్రవాద శిబిరాలపై దాడులు అనివార్యం: జగన్

అమరావతి : దేశ సార్వభౌమత్వాన్ని కాపాడేందుకు, ఉగ్రవాదుల దాడుల నుంచి పౌరులను రక్షించేందుకు చేపట్టే చర్యల్లో భాగంగా 'ఆపరేషన్ సిందూర్' వంటివి అనివార్యమని వైఎస్సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అన్నారు. తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో పార్టీ పార్లమెంటరీ నియోజకవర్గాల పరిశీలకులు, రీజినల్ కోఆర్డినేటర్లతో సమావేశమయ్యారు. ఈ భేటీకి ముందు కొందరు ముఖ్య నేతలతో ఆయన 'ఆపరేషన్ సిందూర్' గురించి ప్రత్యేకంగా చర్చించారు. ఈ సందర్భంగా జగన్ మాట్లాడుతూ... ఉగ్రవాద స్థావరాలు, వారి శిక్షణ శిబిరాలపై దాడులు చేయడం అనేది దేశ రక్షణలో కీలకమైన భాగమని అభిప్రాయపడ్డారు. "దేశ సార్వభౌమత్వాన్ని కాపాడుకోవడం, ఉగ్రవాదుల దాడుల నుంచి తన పౌరులను రక్షించుకోడం అన్నది దేశానికి అత్యంత ముఖ్యమైన కర్తవ్యం" అని ఆయన స్పష్టం చేశారు. కశ్మీర్‌లోని పహల్గామ్ లో అమాయకులైన పర్యాటకులపై జరిగిన ఉగ్రవాదుల దాడిని జగన్ తీవ్రంగా ఖండించారు. ఇది మానవత్వంపై జరిగిన దాడిగా ఆయన అభివర్ణించారు. ఇటువంటి క్రూరమైన ఉగ్ర చర్యలను భారత రక్షణ దళాలు సమర్థవంతంగా తిప్పికొట్టాయని ప్రశంసించారు. "అలాంటి ఉగ్ర చర్యలపై భారత రక్షణ దళాలు గట్టిగా స్పందించాయి. ఆపరేషన్ సిందూర్ అనివార్యమైన చర్య. భారత రక్షణ బలగాలకు యావత్‌దేశం అండగా నిలుస్తుంది" అని జగన్ తెలిపారు. దేశ పౌరుల భద్రత లక్ష్యంగా రక్షణ బలగాలు తీసుకుంటున్న ప్రతి చర్యకు దేశం మొత్తం మద్దతుగా ఉంటుందని ఆయన అన్నారు.

## 'ఆపరేషన్ సిందూర్'పై అమిత్ షా ఫస్ట్ రియాక్షన్

మొదటి పేజి తరువాయి

ఈ చర్యతో ఇరు దేశాల మధ్య ఉద్రిక్తతలు ఒక్కసారిగా పెరిగాయి. కేంద్ర ప్రభుత్వం ఈ దాడులను తీవ్రవాదంపై భారత ఉక్కు సంకల్పానికి నిదర్శనంగా అభివర్ణించింది.

భారత వైమానిక దాడుల వివరాలు

విశ్వసనీయ వర్గాల సమాచారం ప్రకారం భారత వైమానిక దళానికి చెందిన రాఫెల్ యుద్ధ విమానాలు ఈ ఆపరేషన్‌లో పాల్గొన్నాయి. పాకిస్థాన్‌లోని బహవల్‌పూర్, మురిద్కే, సియాల్‌కోట్‌తో పాటు పీవోకేలోని పలు ఉగ్రవాద శిబిరాలను లక్ష్యంగా చేసుకుని ఈ దాడులు జరిగాయి. మొత్తం తొమ్మిది ఉగ్ర స్థావరాలను ధ్వంసం చేసినట్లు తెలుస్తోంది. ఈ దాడుల్లో స్కాల్ప్, హ్యామర్ వంటి అత్యాధునిక క్షిపణులను ఉపయోగించినట్లు సమాచారం. లష్కరే తోయిబా, జైషే మహ్మద్ వంటి ఉగ్రవాద సంస్థలకు కీలక కేంద్రాలైన బహవల్‌పూర్, మురిద్కేలను లక్ష్యంగా చేసుకోవడం ద్వారా ఉగ్రవాద నెట్‌వర్క్‌ను దెబ్బతీయడమే ఈ ఆపరేషన్ ప్రధాన ఉద్దేశంగా కనిపిస్తోంది.

ప్రభుత్వ పెద్దల స్పందన, అంతర్గత మద్దతు

కేంద్ర హోంమంత్రి అమిత్ షా స్పందిస్తూ 'పహల్గామ్‌లో మన అమాయక సోదరుల దారుణ హత్యకు ఇది భారత్ ఇచ్చిన సమాధానం' అని వ్యాఖ్యానించారు. రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఆర్మీ, వైమానిక దళం, నౌకాదళ అధిపతులతో మాట్లాడి పరిస్థితిని సమీక్షించారు. అనంతరం 'భారత్ మాతా కీ జై' అంటూ ట్వీట్ చేశారు. విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ 'ఉగ్రవాదంపై ప్రపంచం జీరో టాలరెన్స్ చూపాలి' అని అన్నారు. పహల్గామ్ దాడి బాధితుల కుటుంబ సభ్యులు భారత సైన్యం చర్య పట్ల హర్షం వ్యక్తం చేస్తూ, తమకు న్యాయం జరిగిందని భావోద్వేగానికి గురయ్యారు. కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ, శశి థరూర్, శివసేన (యూబీటీ) నేత ఆదిత్య థాకరే వంటి ప్రతిపక్ష నాయకులు కూడా ఈ దాడులను స్వాగతించారు. పలువురు బాలీవుడ్ ప్రముఖులు సైతం భారత సైన్యాన్ని అభినందిస్తూ 'జై హింద్ కీ సేనా' అంటూ సోషల్ మీడియాలో పోస్టులు పెట్టారు.

## కర్రెగుట్టల్లో భారీ ఎన్ కౌంటర్... 22 మంది మావోలు మృతి

ప్రస్తుతం ఘటనా స్థలంలో కాల్పులు ఇంకా కొనసాగుతున్నాయని సమాచారం. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల సమీపంలోని అటవీ ప్రాంతమైన కర్రెగుట్టలను లక్ష్యంగా చేసుకుని భద్రతా బలగాలు ఈ భారీ ఆపరేషన్‌ను చేపట్టాయి. డిస్ట్రిక్ట్ రిజర్వ్ గార్డ్ (డీఆర్జీ), కోబ్రా, సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్ (సీఆర్పీఎఫ్), స్పెషల్ టాస్క్ ఫోర్స్ (ఎస్టీఎఫ్), బస్తర్ ఫైటర్స్, ఛత్తీస్‌గఢ్ ఆర్మ్‌డ్ ఫోర్స్ (సీఏఎఫ్) కు చెందిన బలగాలు సంయుక్తంగా ఈ కూంబింగ్ ఆపరేషన్‌లో పాల్గొంటున్నాయి. ఈ కీలక ఆపరేషన్‌ను అడిషనల్ డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (ఏడీజీ) వివేకానంద సిన్హా స్వయంగా పర్యవేక్షిస్తున్నట్లు తెలిసింది. సీఆర్పీఎఫ్ ఇన్‌స్పెక్టర్ జనరల్ (ఐజీ) రాకేశ్ అగర్వాల్, బస్తర్ రేంజ్ ఐజీ పి. సుందరరాజ్ లు ఎప్పటికప్పుడు ఆపరేషన్ పురోగతిని సమీక్షిస్తూ, క్షేత్రస్థాయిలోని బలగాలకు దిశానిర్దేశం చేస్తున్నారు. అటవీ ప్రాంతంలో ఇంకా మావోయిస్టులు ఉన్నారన్న సమాచారంతో బలగాలు గాలింపు చర్యలను ముమ్మరం చేశాయి. ఎదురుకాల్పులు కొనసాగుతున్న నేపథ్యంలో, మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఈ ఘటనతో సరిహద్దు ప్రాంతాల్లో తీవ్ర ఉద్రిక్తత నెలకొంది.

## ఉగ్ర స్థావరాలపై దాడి: సీఎం రేవంత్ రెడ్డి 'జైహింద్'

'ఆపరేషన్ సిందూర్' పరిణామాల నేపథ్యంలో రాష్ట్రంలో ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ముందుజాగ్రత్త చర్యలు చేపట్టాలని అన్ని ప్రభుత్వ విభాగాలను రేవంత్ రెడ్డి అప్రమత్తం చేశారు. ఈ మేరకు ఉన్నతాధికారులకు కీలక ఆదేశాలు జారీ చేసినట్లు సమాచారం. ఈ రోజు సాయంత్రం రాష్ట్రంలో నిర్వహించ తలపెట్టిన మాక్‌డ్రిల్ కార్యక్రమాన్ని కూడా ఆయన స్వయంగా పర్యవేక్షించనున్నారు. రాష్ట్ర భద్రతా యంత్రాంగం సంసిద్ధతను సమీక్షించడమే ఈ పర్యవేక్షణ ఉద్దేశంగా తెలుస్తోంది. అలాగే, ప్రస్తుతం ఢిల్లీ పర్యటనలో ఉన్న ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కతో రేవంత్ రెడ్డి ఫోన్‌లో మాట్లాడారు. తాజా పరిస్థితుల దృష్ట్యా పర్యటనను ముగించుకుని తక్షణమే హైదరాబాద్‌కు తిరిగి రావాల్సిందిగా సూచించారు. రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితులను ఎప్పటికప్పుడు సమీక్షించేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. భారత సైన్యం చేపట్టిన ఈ సాహసోపేత చర్య దేశవ్యాప్తంగా ప్రశంసలు అందుకుంటున్న వేళ, రాష్ట్ర ప్రభుత్వం కూడా అప్రమత్తంగా వ్యవహరిస్తూ తగిన చర్యలు చేపడుతోంది.

## 'ఆపరేషన్ సిందూర్' పై టీడీపీ నేతల హర్షం...
## వందేమాతరం నినాదాలతో మార్మోగిన పార్టీ ఆఫీసు

ఉగ్రవాదంపై కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న కఠిన చర్యలకు తమ పార్టీ సంపూర్ణ మద్దతు ఇస్తుందని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో నేతలు 'వందేమాతరం' నినాదాలతో భారతమాతకు జయజయధ్వానాలు పలికారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ, ఉగ్రవాదులపై భారత సైన్యం జరిపిన దాడి దేశం గర్వించదగ్గ విషయమని అన్నారు. "ఉగ్రమూకలను అంతమొందించేందుకు కేంద్ర ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకున్నా సంపూర్ణ మద్దతు ఇస్తామని మా నాయకుడు, ముఖ్యమంత్రి చంద్రబాబు, యువనేత నారా లోకేశ్ అమరావతి పునర్నిర్మాణ ప్రారంభోత్సవ సభలో ప్రజల సమక్షంలోనే బహిరంగంగా ప్రకటించారు" అని ఆయన గుర్తు చేశారు. 'ఆపరేషన్ సిందూర్' పేరుతో ఉగ్రవాద శిబిరాలను నేలమట్టం చేయడం గర్వకారణమని, ఇలాంటి సమయంలో కులాలు, మతాలు, ప్రాంతాలకు అతీతంగా యావత్ భారతావని ప్రధాని మోదీ తీసుకునే నిర్ణయాలకు మద్దతు తెలపాలని పిలుపునిచ్చారు. భారత సైన్యానికి దేశం మొత్తం అండగా నిలవాలని, సైనికులు ధైర్యంగా ఉగ్రవాదులను ఏరివేసి పౌరుల భద్రతను కాపాడాలని ఆకాంక్షించారు. టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య మాట్లాడుతూ, అంతర్జాతీయ సమాజం మద్దతుతో పాకిస్థాన్‌లోని ఉగ్రవాద శిబిరాలపై భారత్ దాడులు చేసి ఉగ్రవాదులను మట్టుబెట్టడం హర్షణీయమని అన్నారు. "రాత్రి జరిగిన ఈ దాడితో పాకిస్థాన్‌లోని ఉగ్రవాద శక్తులు వణికిపోతున్నాయి. మన వైపు చూడాలంటేనే భయపడేలా ప్రధాని మోదీ చర్యలు తీసుకుంటున్నారు" అని ఆయన వ్యాఖ్యానించారు. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా మోదీ ప్రభుత్వానికి ప్రతి ఒక్కరూ అండగా నిలవాలని, ప్రపంచమంతా ఉగ్రవాదాన్ని వ్యతిరేకిస్తోందని, అమాయక ప్రజల ప్రాణాలను బలిగొంటున్న ఉగ్రవాద మూకలను సమూలంగా తుదముట్టించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీలు చిరంజీవిరావు, పేరాబత్తుల రాజశేఖరం, మాజీ ఎమ్మెల్సీ అశోక్ బాబు, శెట్టిబలిజ కార్పొరేషన్ చైర్మన్ కుడిపూడి సత్తిబాబు, భాష్యం విద్యాసంస్థల అధినేత భాష్యం రామకృష్ణ, టీడీపీ సీనియర్ నాయకుడు రమణ, బ్రాహ్మణ సాధికార సమితి కన్వీనర్ బుచ్చి రాంప్రసాద్, గంటా గౌతమ్, వల్లూరి కిరణ్ తదితరులు పాల్గొన్నారు. ఉగ్రవాదంపై కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న దృఢమైన వైఖరికి టీడీపీ పూర్తి మద్దతు ఉంటుందని వారు పునరుద్ఘాటించారు.

## తొలకరి నాటికి మరమ్మతులు పూర్తి చేయండి

## అధికారులకు ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ ఆదేశం



నూజివీడు ప్రతినిధి మే 7శుభోదయం న్యూస్: ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ తో కలిసి సీతంపేట కాలువ సైఫన్ మరమ్మతు పనులకు శంకుస్థాపన చేసిన ఎంపీ పుట్టా మహేష్ కుమార్... కాలువల మరమ్మతుల పనులు తొలకరి నాటికి పూర్తి చేయాలని ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ అధికారులను ఆదేశించారు. దెందులూరులో రూ.77.45 లక్షల వ్యయంతో చేపట్టిన సీతంపేట కాలువ సైఫన్ మరమ్మతు పనులకు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ తో కలిసి బుధవారం ఎంపీ పుట్టా మహేష్ కుమార్ శంకుస్థాపన చేశారు. కాలువ వద్ద ఏర్పాటు చేసిన శిలాఫలకాన్ని ఆవిష్కరించి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ పుట్టా మహేష్ కుమార్ మాట్లాడుతూ సీతంపేట కాలువపై సైఫన్ మరమ్మతులతో ఈ ప్రాంత ప్రజల దీర్ఘకాలిక సమస్యకు పరిష్కారం లభించిందని తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి రాష్ట్రంలో అభివృద్ధి పనులు శరవేగంగా జరుగుతున్నాయని తెలిపారు. దెందులూరు నియోజకవర్గం అభివృద్ధికి ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ఎనలేని కృషి చేస్తున్నారని ఎంపీ ప్రశంసించారు. ప్రాధాన్యత క్రమంలో ఆయా సమస్యల పరిష్కారానికి అవసరమైన నిధుల మంజూరుకు తనవంతు కృషి చేస్తానని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ మాట్లాడుతూ తమ ప్రభుత్వం రైతుల పక్షపాత ప్రభుత్వాన్ని, కొందరు కావాలనే సామాజిక మాధ్యమాల్లో ధాన్యం కొనుగోలు చేయడం లేదని అసత్య ప్రచారాలు చేస్తున్నారని, అలాంటి వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎంపీ మహేష్ కుమార్ సహకారంతో నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నట్లు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ తెలిపారు. అనంతరం స్థానిక ప్రజల విజ్ఞప్తి మేరకు దెందులూరు సమీపంలో నిరుపయోగంగా ఉన్న రైల్వే లోలెవెల్ బ్రిడ్జిని ఎంపీ, ఎమ్మెల్యే పరిశీలించారు. వర్షాకాలంలో వరద నీరు పోటెత్తి సందర్భాల్లో రాకపోకలు సాగించడానికి ఇబ్బందులు పడుతున్నామని స్థానికులు ఎంపీ, ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. సమస్య పరిష్కారానికి చర్యలు చేపడతామని ప్రజలకు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

## జయ శుభమంగళం.. వాసవీమాత దర్శనం

## - భక్తిప్రపత్తులతో వాసవీ కన్యకా పరమేశ్వరి జయంత్యోత్సవం





రెంటచింతల, మండల రిపోర్టర్ – శ్రీనివాసరావు (శుభోదయం న్యూస్): దుర్గ అమ్మవారి మరొక రూపమైన శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆర్యవైశ్యుల ఆడపడుచుగా, కులదేవతగా, ఇలవేల్పుగా భక్తజనుల దైవంగా నీరాజనాలు అందుకుంటోంది. స్థానిక వాసవీ కన్యకా పరమేశ్వరి ఆలయంలో బుధవారం అమ్మవారి 4642 వ జయంతి వేడుకలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఆలయంలో ఉదయం అమ్మవారిని సుప్రభాత సేవతో మేల్కొల్పి వాసవీ మాత మూలవిరాట్టును పట్టు వస్త్రాలు,నగలతో అలంకరించి ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేక అభిషేకాలు, అర్చనలతో విశేష పూజలు,కలశోత్సవం పూజలు నిర్వహించారు. ఉదయం పతాకావిష్కరణ చేసి అమ్మవారి ఉత్సవ విగ్రహానికి క్షీరాభిషేకం, 102 మంది మహిళలచే కుంకుమ పూజలు నిర్వహించారు. మహిళలచే ఉయ్యాల సంప్రదాయ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు శ్రిష్టి సత్యనారాయణ శర్మ మాట్లాడుతూ అమ్మవారు ప్రేమ, నైతిక విలువల ధర్మాలను చాటి చెప్పడమే కాకుండా అమ్మవారిని ఆరాధిస్తే భక్తులను ప్రలోభాల నుంచి రక్షిస్తూ వారి కుటుంబ సాంప్రదాయ విలువలనూ కాపాడుతుందన్నారు. మధ్యాహ్నం మహా మంగళహారతి,అమ్మవారి లడ్డు వేలం పాట నిర్వహించిన అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేసి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సాయంత్రం ఆలయ ప్రాంగణంలో అమ్మవారి సహస్ర పారాయణం జరిగింది. రాత్రి ఆలయం నుంచి అమ్మవారిని ప్రత్యేకంగా పల్లకీలో మంగళవాయిద్యాలు నడుమ పుర వీధుల్లో ఊరేగించారు. ఊరేగింపులో మహిళల కోలాట ప్రదర్శన ఉత్సాహంగా సాగింది. అనంతరం ఆలయంలో పవళింపు సేవ కార్యక్రమం నిర్వహించారు. వేడుకల పూజా కార్యక్రమాల్లో భక్తులు విశేషంగా పాల్గొని అమ్మవారిని దర్శించుకుని తరించారు. భక్తుల దర్శన ఏర్పాట్లను ఆలయ కమిటీ అధ్యక్షుడు కట్టమూరి వెంకట నాగేశ్వరరావు పర్యవేక్షించారు.

# కబ్జా భూములను ప్రజా ప్రయోజనాలకే మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు





ఉమ్మడి అనంతపురం జిల్లా బ్యూరో "నరేంద్ర" (శుభోదయం న్యూస్): ధర్మవరం అభివృద్ధికి బీజేపీ కంకణబద్ధత మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు.మండల అభివృద్ధికి ప్రభుత్వ భూముల వినియోగం తప్పనిసరి %-% మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు స్పష్టం.ముదిగుబ్బ రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ఆదేశాలకు మేరకు ధర్మవరం నియోజకవర్గం ముదిగుబ్బ మండల కేంద్రంలోని కబ్జాలో ఉన్న ప్రభుత్వ భూములను బుధవారం మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు పర్యవేక్షించి మండల అధికారులతో, రెవెన్యూ అధికారులతో మాట్లాడి గత పాలకుల కాలంలో అక్రమంగా కబ్జాకు గురై భద్రత కోల్పోయిన ప్రభుత్వ భూములను న్యాయపూర్వకంగా తిరిగి స్వాధీనం చేసుకొని ప్రజా ప్రయోజనాల కోసం వినియోగించాల్సిన అవసరాన్ని ఆయన స్పష్టం చేశారు. మండల అభివృద్ధి దృష్ట్యా ఈ భూములను ఉపయోగించాల్సిందిగా ఆయన అధికారులను కోరారు. ఆనంతరం, స్థానిక ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన హరీష్ బాబు, ఆసుపత్రి పరిసరాలను శుభ్రంగా ఉంచాలని వైద్య సిబ్బందికి సూచించారు. వైద్య సిబ్బంది, కూడా వెంటనే స్పందిస్తూ తగిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు అదేవిధంగా, త్రాగునీటి కోసం ఆసుపత్రిలో బోర్ అవసరమని వైద్య సిబ్బంది కోరిన నేపథ్యంలో, హరీష్ బాబు వెంటనే ఎంపీడీవో తో ఫోన్ ద్వారా సంప్రదింపులు జరిపారు. దీనిపై ఎంపీడీవో సానుకూలంగా స్పందించి, నాలుగు రోజులలోగా బోర్ పనులు పూర్తి చేసి తాగునీటి సౌకర్యాన్ని కల్పిస్తామని హామీ ఇచ్చారు. తదనంతరం ఎన్డీఏ కూటమి నాయకత్వంలో ప్రజా అవసరాలకు ప్రాధాన్యతనిస్తూ జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు ధర్మవరం నియోజకవర్గ అభివృద్ధికి ఊతమిస్తాయని హరీష్ బాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముదిగుబ్బ బీజేపీ సీనియర్ నాయకులు మాలపాటి రామకృష్ణ, మండల బిజెపి అధ్యక్షులు అంజన్ రెడ్డి, గడ్డం ఓబిరెడ్డి, గంగాధర్ రెడ్డి, దాము, ధర్మవరం పోతుకుంట రాజు, సుబ్బారావు పేట పవన్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఆర్డీటీ ఎఫ్‌సీఆర్ఏ పునరుద్ధరణపై

## మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డికి ఇన్నాళ్లు గుర్తుకు రాలేదా...?


# ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు



ఉమ్మడి అనంతపురం జిల్లా బ్యూరో "నరేంద్ర" (శుభోదయం న్యూస్): ధర్మవరం ఆంధ్రప్రదేశ్‌లో రాయలసీమ ప్రాంతంలో 55 సంవత్సరాలుగా నిరుపేదలకు వైద్య, విద్య, ఉపాధి, మహిళా సాధికారత వంటి రంగాల్లో సేవలందిస్తున్న రూరల్ డెవలప్‌మెంట్ ట్రస్ట్ (ఆర్డీటీ) సంస్థకు విదేశీ విరాళాల స్వీకరణకు అవసరమైన ఎఫ్‌సీఆర్ఏ (ఫారిన్ కాంట్రిబ్యూషన్ రెగ్యులేషన్ యాక్ట్) పునరుద్ధరణ నిలిపివేయబడింది అన్న విషయం రాష్ట్ర అందరికీ తెలిసిన విషయమే..ఈ నేపథ్యంలో, మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి గత కొన్ని నెలలుగా మౌనంగా ఉంటూ, నేడు బత్తలపల్లి లో ర్యాలీ నిర్వహించడం హాస్యాస్పదంగా ఉందని వారు హరీష్ బాబు తెలిపారు. ప్రస్తుతం ఆర్డీటీకి మద్దతుగా ర్యాలీలు నిర్వహిస్తూ, సంస్థకు ఎఫ్‌సీఆర్ఏ పునరుద్ధరణ చేయాలని డిమాండ్ చేస్తున్నారు కదా!!! అయితే, గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలోనే ఆర్డీటీకి ఎఫ్‌సీఆర్ఏ పునరుద్ధరణ నిలిపివేయబడినప్పుడు ఆయన ఎందుకు స్పందించలేదు? వారు మరోసారి గుర్తు చేశారు. కేతిరెడ్డి పదవీకాలం ఇంకా ఒకటిన్నర సంవత్సరం ఉండగానే ఆర్డిటికీ ఈ రెన్యువల్ సమస్య వచ్చిన విషయం కేతిరెడ్డికి తెలిసినా... అప్పుడు ఆయన ఎందుకు స్పందించలేదని వారు మండిపడ్డారు. గుడ్ మార్నింగ్ కార్యక్రమం నిర్వహిస్తున్న సమయంలో ఎన్నోసార్లు ఆర్డిటి పట్ల చులకనగా మాట్లాడిన సంగతి కేతిరెడ్డి మరిచిపోయారా ? గుడ్ మార్నింగ్ మీద ఉన్న శ్రద్ధ ఆర్ డి టి సంస్థ పై ఎందుకు ఆ రోజే స్పందించలేదని వారు ప్రశ్నించారు. ప్రజలు ప్రభుత్వ ఇళ్ల మంజూరు గురించి కేతిరెడ్డిని అడుగగా " వాడు ఆర్డీటీ వాడు కట్టించలేదా ? వాడిని అడిగారా " అని ఆర్డీటీ సంస్థని వాడు, వీడు అని దూషించి ఇప్పుడు వారికి మద్దతుగా ర్యాలీలు నిర్వహిస్తే ప్రజలు నమ్మరు అని వారు స్పష్టంగా తెలిపారు. మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి హయాంలో నియోజకవర్గం ఎంత అభివృద్ధి చెందింది?? ఎంత కబ్జాకు గురిచేసింది?? ప్రజలకు తెలుసునని తెలిపారు. అధికారంలో ఉన్నప్పుడు ఆర్డిటిని దూషిస్తూ ఇప్పుడు ముసలి కన్నీరు కార్చడం మీకు తగునా ? అని ప్రశ్నించారు.అప్పట్లో కేతిరెడ్డి మౌనం ఎందుకు మౌనం వహించారు. ఇప్పుడు ఈ ఆకస్మిక ప్రేమ ఆర్డిటిపై ఎందుకు వచ్చింది? ఈ నేపథ్యంలో, కేతిరెడ్డి ఇప్పుడు ఆర్డీటీకి మద్దతుగా మాట్లాడటం రాజకీయ లబ్ధి కోసమేనని స్పష్టం చేశారు. ప్రజలు ఈ అంశాన్ని గమనించాలని వారు తెలిపారు. ఈ ఆర్ డి టి సంస్థ యొక్క సమస్యను రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వంతో త్వరలోనే చర్చించి పరిష్కార దిశగా కృషి చేస్తుందని తెలిపారు. ఆర్డిటికీ ఎన్డీఏ ప్రభుత్వం ఎల్లప్పుడు మద్దతుతో పాటు అండదండలుగా ఉంటుందని వారు స్పష్టం చేశారు. ఆర్డిటి విషయమై ఎన్డీఏ ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వంతో కూడా చర్చిస్తున్నట్లు వారు తెలిపారు. ఆర్డిటి సంస్థ ప్రజలందరికీ అని, ఇందుకు ఎన్డీఏ ప్రభుత్వం భవిష్యత్తులో అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందిస్తుందని హరీష్ బాబు తెలిపారు.

## శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి

## అమ్మవారి దేవస్థానం ఆవరణలో కుంకుమ పూజా కార్యక్రమం





పిడుగురాళ్ల, టౌన్ రిపోర్టర్ శీనివాసరావు (శుభోదయం నూస్): శ్రీ వాసవి కన్యకా పరమేశ్వర అమ్మవారి జన్మదిన వేడుకల సందర్భంగా ఈరోజు పల్నాడు జిల్లా పిడుగురాళ్ల పట్టణంలో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవస్థానం ఆవరణలో జరిగిన కుంకుమ పూజా కార్యక్రమాలకు పెద్ద సంఖ్యలో మహిళా భక్తులు హాజరయ్యారు వీరికి లక్కీ డిప్ ద్వారా బహుమతులు అందజేశారు...ఈ కార్యక్రమానికి పిడుగురాళ్ల పట్టణ ప్రముఖ ఆర్యవైశ్యులు దేవస్థాన కమిటీ వారు పాల్గొన్నారు..పూజా కార్యక్రమం అనంతరం ఆలయ ఆవరణలో వేలాదిమందికి అన్న ప్రసాదాన్ని అందించిన దేవస్థాన కమిటీ వారు.

# మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డిని కలిసిన మాజీ ఎమ్మెల్యే కదిరి బాబురావు



పామూరు, మండలం రిపోర్టర్ బండి రమేష్ (శుభోదయం న్యూస్): తాడేపల్లిలోని వైయస్సార్సీపి కేంద్ర కార్యాలయంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు,మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి అధ్యక్షతన బుధవారం వైసీపీ రీజినల్ కోఆర్డినేటర్లు,పార్లమెంట్ నియోజకవర్గాల పరిశీలకులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి కనిగిరి మాజీ ఎమ్మెల్యే వైసీపీ విశాఖపట్నం పార్లమెంట్ పరిశీలకులు కదిరి బాబురావు హాజరయ్యారు .ఈ సందర్భంగా తనను విశాఖపట్నం పార్లమెంటు పరిశీలకులుగా నియమించినందుకు జగన్మోహన్ రెడ్డి గారిని శాలువాతో సత్కరించి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సమావేశంలో వైఎస్సార్ సీపి బలోపేతానికి తీసుకోవాల్సిన చర్యలపై జగన్మోహన్ రెడ్డి దిశానిర్దేశం చేసినట్లు కదిరి బాబురావు తెలిపారు.

## శ్రీరామ్ వారి వివాహ వేడుకల్లో ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర, దారపనేని



పామూరు, మండలం రిపోర్టర్ బండి రమేష్ (శుభోదయం న్యూస్): కనిగిరి నియోజకవర్గం పామూరు మండలం పామూరు పట్టణ ప్రముఖ రియల్టర్ , సీఎస్ పురం తెలుగుదేశం పార్టీ నాయకులు శ్రీరామ్ శ్రీనివాసులు సోదరులు శ్రీరామ్ వెంకట్రావు శ్రీమతి ప్రమీల దంపతుల ఏకైక పుత్రుడు చిరంజీవి నవీన్, గుంటూరు జిల్లా వాస్తవ్యులు అడపాల శ్రీనివాసరావు శ్రీమతి ప్రసన్న రాణి దంపతుల కుమార్తె నాగజ్యోతిల వివాహ వేడుకలు బుధవారం పామూరు పట్టణంలోని పువ్వాడి రాధాకృష్ణ కన్వెన్షన్ హాలులో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ వివాహ వేడుకల్లో కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ పాల్గొని వధూవరులను అక్షింతలతో ఆశీర్వదించి, వివాహ శుభాకాంక్షలు తెలిపారు. పామూరు మాజీ సర్పంచ్ కావిటి వెంకటసుబ్బయ్య, తూర్పు కట్టకిందపల్లి మాజీ సర్పంచ్ , నీటి సంఘం చైర్మన్ గురు స్వామి, ఉప్పు గళ్ళ సురేష్, నుచ్చు పొద టిడిపి గ్రామ పార్టీ అధ్యక్షులు ఆరెకొండ హరిప్రసాద్, మోపాడు టిడిపి నాయకులు యరసింగ్ రాయుడు శ్రీరామ్ వారి కుటుంబ సభ్యులు, అడపాల వారి కుటుంబ సభ్యులు వధూవరులను అక్షింతలతో ఆశీర్వదించి వివాహ శుభాకాంక్షలు తెలిపారు.

## ఘనంగా జగద్గురు

## శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి 332 ఆరాధన మహోత్సవం



పామూరు, మండలం రిపోర్టర్ బండి రమేష్ (శుభోదయం న్యూస్): భూత భవిష్యత్తు వర్తమాన లను సమస్త జీవరాశులకు కాలజ్ఞాన రూపంలో అందించిన తత్వవేత్త, ఆధ్యాత్మిక యుగపురుషుడు, కుల మతాలకు అతీతంగా శిష్యులను సంపాదించుకున్న గోవింద మాంబ సమేత జగద్గురు శ్రీ శ్రీ శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారి 332వ ఆరాధన మహోత్సవాలు బుధవారం పామూరు పట్టణంలోని విరాట్ నగర్‌లో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా స్వామివారికి వేకువజాము నుంచే ఆలయ పూజారులు గణపతి పూజ, అభిషేకాలు, సహస్రనామ అర్చనలు నిర్వహించారు. అనంతరం విచ్చేసిన భక్తులకు ఆలయ కమిటీ వారు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన గౌరవ అధ్యక్షులు వినుకొండ రామాచారి, దేవస్థాన చైర్మన్ ఎం దొరసానా చారి, మండల విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు నొస్స%శీ% నాగేంద్ర చారి, విశ్వబ్రాహ్మణ కమ్యూనిటీ రాష్ట్ర నాయకులు పెరమన విజయ్ కుమార్ చారి, దేవస్థాన కమిటీ సభ్యులు పెరమన బాల బ్రహ్మాచారి, శానంపూడి శేఖర్ ఆచారి, పోలిచర్ల బాల బ్రహ్మాచారి, మంగంపేట ప్రసాద్ ఆచారి, నొస్సం సుకేష్ ఆచార్యులు, సానాల శ్రీశైలం ఆచారి, విశ్వబ్రాహ్మణ సంఘం సభ్యులు, సోదర, సోదరీమణులు తదితరులు పాల్గొన్నారు.

## తీగలేరుతోనే సస్యశ్యామలం

## రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కెవివి ప్రసాద్



యర్రగొండపాలెం, నియోజకవర్గ ఇంచార్జి – కాకర్ల కోటయ్య (శుభోదయం న్యూస్) : తీగలేరు తోనే మండలం సత్యశ్యామలం అవుతుందని రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కెవివి ప్రసాద్ అన్నారు. బుధవారం పుల్లలు చెరువు మండలంలోని కుందంపల్లి గ్రామంలోని తీరలేరు కాలువ కోసం పోస్ట్ కార్డుల




ఉద్యమం చేపట్టారు. ఈ సందర్భంగా కెవివి ప్రసాద్ మాట్లాడుతూ వ్యవసాయం చేయాలంటే మన ప్రాంతంలో ప్రతిరోజు జనసేన గండంగా మారిందని అన్నారు. నిమ్మ, బత్తాయి వగైరా పంటలు పూర్తిగా ఎండిపోయాయి అన్నారు. భూగర్భ జలాలు పడిపోయి వేయి అడుగులేసిన నీళ్లు పడటం లేదన్నారు. పంటను వదులుకోలేక ఒక్కొక్క రైతు మూడు నుంచి ఐదు బోర్లు వేసిన నీళ్లు పడటం లేదు అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు తీగ తీగలేరు ప్రాజెక్టుపై దృష్టి పెట్టాలని అన్నారు. గత టిడిపి ప్రభుత్వంలో సర్వే నిర్వహించారని, ఇప్పుడు ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని అన్నారు. యర్రగొండపాలెం ఇంచార్జి ఎరీక్షన్ బాబు తీగలపై సమస్యను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లాలని ఆయన కోరారు. తీగలేరు కాలువ వస్తే ఈ ప్రాంతంలో రైతులతో పాటు తాగునీరు సమస్యకు పరిష్కార మార్గం ఉంటుందన్నారు. పులచెరువు మండలంలోని అన్ని చెరువులకు అనుసంధానం చేయాలని అన్నారు. కరువు కాటకాల నుండి విముక్తి చెందే విధంగా పాలకులు పనిచేయాలని అన్నారు. పోస్ట్ కార్డుల ఉద్యమంలో రైతులతో పాటు మహిళలు అధిక సంఖ్యలో మద్దతు పలుకుతున్నారని అన్నారు. తీగలేరు కాలువకు 2017లో సర్వే పూర్తి అయినా ఇంతవరకు పనులు ప్రారంభించలేదన్నారు. యర్రగొండపాలెం మండలంలోని వీరాయిపాలెం దగ్గర కాలువ ఆగిపోయిందన్నారు. రాజకీయాలకు, పార్టీలకతీతంగా వెలుగొండ ప్రాజెక్టు తీగలేరు సాధన సమితి ఆధ్వర్యంలో తీగలేరు సాధించే వరకు అన్ని ప్రజలను కలుపుకొని ఉద్యమాలు ఉదృతం చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో తీగలేరు సాధన సమితి సభ్యులు గోపవరపు వెంకట గురునాథం, కొర్లగుంట జానకి రఘు, టి సి హెచ్ చెన్నయ్య, దేవుండ్ల శ్రీనివాస్, బాణాల రామయ్య, కుందూరు కోటిరెడ్డి, వేముల వెంకటేశ్వర్లు, మన్నె సాంబశివరావు, పారా వెంకటనారాయణ, పునగిరి నారాయణ, చర్లగల చలమయ్య, కొల్లిపాటి నారాయణ, డి శ్రీను, టి నాగ శేషులు, గంట ఆవులయ్య రైతులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# : ఘనంగా వాసవి మాత జన్మోత్సవ వేడుకలు.



బీర్కూర్, మండలం రిపోర్టర్ (శుభోదయం న్యూస్):ఆర్యవైశ్య కుల దైవం వాసవి కన్యాకాపరమేశ్వరి జన్మోత్సవ వేడుకలు బుధవారం రోజు బీర్కూరులో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆర్యవైశ్య సంఘ భవనంలో వాసవి మాత చిత్ర పటానికి పూలమాలలు వేసి కొబ్బరికాయలు కొట్టి పూజలు చేసారు. మంగళహారతులు ఇచ్చి తీర్థ ప్రసాదాలు అందచేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు కర్ణాకంటి ప్రవీణ్ గుప్తా, కార్యదర్శి రంజిత్, కోశాధికారి ప్రవీణ్, సభ్యులు కందుకుర్తి సంతోష్, సాయినాథ్, నాగరాజు, నర్సింలు, మహాజన్ సంతోష్, గోపినాథ్, రేణికుంటి రమేష్, దారం గంగాధర్, వీరేశం, రాకేష్, సంగమేశ్వర్ సభ్యులు పాల్గొన్నారు.

## అంజిరెడ్డి హాస్పిటల్లో ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన..
## ఈఎస్ఐ వారికి కూడా
## వైద్య సేవలు ప్రారంభం: డాక్టర్ లోకిరెడ్డి శ్రీనివాసరెడ్డి




మాచర్ల నియోజకవర్గ ఇన్చార్జ్, వేల్పుల చిన్న గురవయ్య (శుభోదయం న్యూస్) : మాచర్ల పట్టణంలోని రామ టాకీస్ లైన్లో ఉన్న డాక్టర్ అంజిరెడ్డి హాస్పిటల్ లో బుధవారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ఈ శిబిరంలో 200 మందికి ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈసీజీ, రక్త పరీక్షలు ఈ శిబిరంలో ఉచితంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ లోకిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ పిడుగురాళ్ల, మాచర్ల, నరసరావుపేట పట్టణాలలో అంజిరెడ్డి హాస్పిటల్స్ ద్వారా పల్నాడు ప్రాంత ప్రజలే కాక దూర ప్రాంతాలనుండి కూడా వచ్చి వైద్య సేవలు పొందుతున్నారని అన్నారు. ఇప్పటివరకు ఆరోగ్యశ్రీ,ఈహెచ్ఎస్, ద్వారా ఉచితంగా ఆరోగ్య సేవలు అందించినట్లు తెలిపారు. ఇప్పటినుండి ఈఎస్ఐ కార్డు ఉన్నవారికి కూడా ఉచితంగా వైద్య సేవలు అందించనున్నట్లు ఆయన తెలిపారు. దీని ద్వారా అన్ని రకాల ఆపరేషన్లు ఉచితంగా చేయనున్నట్లు పేర్కొన్నారు. ఈ శిబిరంలో డాక్టర్ నవీన్,డాక్టర్ సాయి,డాక్టర్ భరత్,డాక్టర్ ప్రియాంక తదితరులు పాల్గొన్నారు.

## దేశ రక్షణ కోసం అందరు సిద్ధంగా ఉండాలి...
## తుగ్గలి తహసిల్దార్ రమాదేవి...



తుగ్గలి, మండల రిపోర్టర్ మాధవ్ (శుభోదయం న్యూస్): దేశ రక్షణ కోసం అందరు సిద్ధంగా ఉండాలని తహసిల్దార్ రమాదేవి అన్నారు. బుధవారం జొన్నగిరి గ్రామంలో భారత్ పాకిస్తాన్ మధ్య జరుగుతున్న యుద్ధం పట్ల బుధవారము జొన్నగిరి గ్రామంలో పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది, హెల్త్ డిపార్ట్మెంట్ ,రెవెన్యూ అధికారులు కలసి మాక్ డ్రిల్ ప్రోగ్రాం చేశారు. ఈ సందర్భంగా తహసిల్దార్ రమాదేవి మాట్లాడుతూ ప్రస్తుతము భారత్ పాకిస్తాన్ దేశాల మధ్య యుద్ధం జరిగే ప్రమాదం నెలకొందని, అందువల్ల మన దేశానికి మద్దతుగా మనమందరం సిద్ధంగా ఉండాలని ఆమె తెలిపారు. యుద్ధం జరగడం వల్ల కలిగే విషయాలను ఆమె ప్రజలకు తెలియజేశారు .ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఓబులేసు, ఎస్సై మల్లికార్జున, రెవెన్యూ ఇన్స్పెక్టర్ వెంకటరాముడు, వీఆర్వో కాశీ రంగస్వామి, పంచాయతీ కార్యదర్శి నారాయణస్వామి, జియో మైసూర్ పి ఆర్ ఓ రామ్మోహన్ రెడ్డి, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## రాంపల్లి గ్రామంలో 20 కుటుంబాలు
## బిజెపిలోకి చేరిక...ఆదోని ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి...



తుగ్గలి, మండల రిపోర్టర్ మాధవ్ (శుభోదయం న్యూస్ ): భారతీయ జనతా పార్టీ తోనే దేశ అభివృద్ధి సాధ్యమని ఆదోని ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి పేర్కొన్నారు. బుధవారం రాత్రి రాంపల్లి గ్రామంలో జరిగిన బిజెపి బహిరంగ సభలో గ్రామానికి చెందిన కే రంగయ్య, సంజీవరెడ్డి ఆచార్ ల తో పాటు 20 కుటుంబాలు బిజెపి పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పార్థసారథి బిజెపిలో చేరిన వారందరికీ బిజెపి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే పార్థసారథి మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దేశ రక్షణ కోసం, దేశ అభివృద్ధి కోసం ఎంతో కృషి చేస్తున్నారని అన్నారు. ఈ సందర్భంగా గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యే పార్థసారథి కి కే. రంగయ్య ఆధ్వర్యంలో డ్రమ్స్ వాయిద్యాల మధ్య ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పలువురు సచివాలయ ఉద్యోగులు తమకు ప్రమోషన్లు కల్పించాలని వెల్ఫేర్ అసిస్టెంట్ల సంఘం జిల్లా అధ్యక్షులు పులి శేఖర్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే పార్థసారథి వినితపత్రం అందజేశారు.

## అప్పుల బాధ భరించలేక రైతు ఆత్మహత్య



తుగ్గలి, మండల రిపోర్టర్ మాధవ్ (శుభోదయం న్యూస్ ): మండలం పరిధిలోని గిరిగేట్ల గ్రామంలో టి. భూషన్న(63) అనే రైతు అప్పుల బాధ భరించలేక పురుగుల మందు సేవించి ఆత్మహత్య చేసుకున్నారు. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల మేరకు టీ .భూషణ్ అనే రైతు తనకున్న రెండు ఎకరాల పొలముతో పాటు అదనంగా మరో మూడు ఎకరాలు పొలాన్ని కౌలుకు తీసుకుని సాగు చేస్తూ జీవనం కొనసాగిస్తున్నారు. తనకున్న ఇద్దరు కుమార్తెలకు వివాహం చేసి, భార్య అనారోగ్యానికి గురి కావడంతో ఆమెకు వైద్యం అందించేందుకు చేసిన అప్పులు ఎక్కువకపోవడం, అంతేకాక భార్య చనిపోవడంతో చేసిన అప్పులు ఎలా తీర్చాలని మనోవేదనకు గురై గ్రామ చివరలోనే వ్యవసాయ తోటలో గత నాలుగు రోజుల క్రితం పురుగుల మందు సేవించారు. ఈ విషయం గమనించిన కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం పత్తికొండ ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువెళ్లి చికిత్స చేయించారు. అనంతరం మెరుగైన చికిత్స కోసం కర్నూల్ ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లారు. అక్కడ చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందారు .ఈ విషయంపై కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు తుగ్గలి పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## బీసీ మహిళలకు కుట్టు మిషన్ల శిక్షణ తరగతులు
## పేరిట కూటమి ప్రభుత్వం భారీ అవినీతి...



డోన్, మండల రిపోర్టర్ మాధవ్ (శుభోదయం న్యూస్ ): రాష్ట్రంలో బీసీ మహిళలకు కుట్టుమిషన్ల శిక్షణ తరగతులు పేరిట కూటమి ప్రభుత్వం భారీగా 230 కోట్లు అవినీతికి పాల్పడిందని మా నాయకుడు జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు నంద్యాల జిల్లా రెవెన్యూ అధికారికి వినతి పత్రం అందజేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా వైసీపీ నాయకులు నంద్యాల జిల్లా డోన్ నియోజకవర్గం బీసీ సెల్ అధ్యక్షులు చనుగొండ్ల మద్దిలేటి నాయుడు బనగానపల్లి బీసీ సెల్ అధ్యక్షుడు జగన్ నందికొట్కూరు బీసీ సెల్ అధ్యక్షుడు వినోద్ మాట్లాడుతూ . కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత బీసీలకు జరుగుతున్న అన్యాయాలపై బిసి మహిళల కుట్టు మిషన్ల శిక్షణా తరగతులు పేరిట ఈ కూటమి ప్రభుత్వం అవినీతి కుంభకోణానికి పాల్పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు కార్యకర్తలు కలిసి నంద్యాల జిల్లా రెవెన్యూ అధికారికి వినతిపత్రం అందజేయడం జరిగిందన్నారు...

## వైభవంగా అల్లూరి సీతారామరాజు జయంతి వేడుకలు
## 11వ పోలీస్ బెటాలియన్, కమాండెంట్




సిద్ధవటం, మండల విలేకరి జాకీర్ హుస్సేన్ (శుభోదయం న్యూస్): బుధవారం కమాండెంట్ శ్రీ కె ఆనంద రెడ్డి ఆదేశాల మేరకు పోలీస్ బెటాలియన్ భాకరాపేట నందు అల్లూరి సీతారామరాజు వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భముగా కమాండెంట్ శ్రీ కె ఆనంద రెడ్డఅల్లూరి సీతారామరాజు చిత్రపటానికి పూల మాలలువేసి నివాళుల అర్పించారు, కమాండెంట్ మాట్లాడుతూ భారత స్వాతంత్ర్య చరిత్రలో అల్లూరి సీతారామరాజు ఒక మహోజ్వల శక్తి. యీయన జరిపిన సాయుధ పోరాటం స్వాతంత్ర్య ఉద్యమంలో ఒక ప్రత్యేక అధ్యాయం. సాయుధ పోరాటం ద్వారానే స్వతంత్రం వస్తుందని నమ్మి, దాని కొరకే తన ప్రాణాలర్పించిన యోధుడు. కేవలం 27 ఏళ్ళ వయసులోనే బ్రిటిషు సామ్రాజ్యమనే మహా శక్తిని ఢీకొన్నాడు అని కొనియాడారు.. ఈ కార్యక్రమములో పాల్గొన్నవారు అసిస్టెంట్ కమాండెంట్ శ్రీ పి.యెన్.డి. ప్రసాద్ అసిస్టెంట్ కమాండెంట్/డిఎస్పీ శ్రీ కె వెంకట రెడ్డి లు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీ భద్రావతి భావనారాయణ వేంకటేశ్వర స్వాముల
## మూలవిరాట్లకు ఇత్తడి సర్వాంగాలు బహుకరణ



సిద్ధవటం, మండల విలేకరి జాకీర్ హుస్సేన్ (శుభోదయం న్యూస్): సిద్దవటం మండలం మాధవరం-1 గ్రామంలో వెలసిన శ్రీ భద్రావతి భావనారాయణ సమేత సీతారాముల దేవస్థానంలో 28వ వార్షిక బ్రహ్మోత్సవాలు సందర్భంగా అదే గ్రామానికి చెందిన అవ్వారు రవిశంకర్, బాబూరావు సోదరులు శ్రీ భద్రావతి భావనారాయణ శ్రీ వేంకటేశ్వర స్వాముల మూల మూర్తులకు ఇత్తడి సర్వాంగాలు(తొడుగులు), కిరీటాలు మరియు శ్రీ భద్రావతి భావనారాయణ శ్రీ వేంకటేశ్వర స్వాములు మరియు శ్రీ సీతారామ లక్ష్మణ, హనుమంతుల మూల మూర్తులకు వెండి తిరునామాలు బహుకరించారు. ఈ సందర్భంగా వారు ఆలయ



కమిటీ సభ్యులు మాట్లాడుతూ పద్మశాలీయుల కులదైవం శ్రీ భద్రావతి భావనారాయణ స్వాముల 28వ వార్షిక బ్రహ్మోత్సవాలు సందర్భంగా ఉదయం నుండి పంచామృత అభిషేకాలు హోమాలు నిర్వహించామని రాత్రి స్వామి వార్ల కళ్యాణ మహోత్సవం అత్యంత వైభవంగా నిర్వహిస్తామని అనంతరం ఉత్సవ మూర్తులకు గ్రామోత్సవం జరుగుతుందని గురువారం మహా నైవేద్యాలు , వసంతోత్సవం, తీర్థప్రసాదాలు లాంటి కార్యక్రమాలు వుంటాయని తెలిపారు.

## ప్రతి ఏటా అల్లూరి సీతారామరాజు జయంతి వేడుకలు
## కర్లపాలెంలో భారీగా చేస్తాం : ఏకశిరి నరసింహారావు



(శుభోదయం న్యూస్) బాపట్ల జిల్లా : కర్లపాలెంలో అల్లూరి సీతారామరాజు జయంతి వేడుకలు సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించిన గిరిజన యానాది సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి ఏకశిరి నరసింహారావు, బీసీ సమన్వయ కమిటీ బాపట్ల జిల్లా కన్వీనర్ మాచవరం శ్రీనివాసులు, సంచార జాతుల రాష్ట్ర నాయకులు చల్ల రామయ్య, బీసీ సమన్వయ కమిటీ జిల్లా అధ్యక్షులు ఉప్పాల మురళి గౌడ్, బీసీ సమన్వయ కమిటీ బాపట్ల కన్వీనర్ దేవరపల్లి చెంచు బాబు, చల్ల చిరంజీవి భారీగా కర్లపాలెం బాపట్ల పట్నం ప్రజలు ముఖ్యంగా చిన్నారులు అల్లూరి సీతారామరాజు కి ఘన నివాళులర్పించారు, జోహార్ సీతారామరాజు కి జోహార్,

## కర్లపాలెంలో అల్లూరి సీతారామరాజుకి పూలమాలలు
## వేసి ఘన నివాళులర్పించిన బీసీ సమన్వయ కమిటీ
## జిల్లా కన్వీనర్ మాచవరం శ్రీనివాసులు



(శుభోదయం న్యూస్) బాపట్ల జిల్లా : కర్లపాలెంలో అల్లూరి సీతారామరాజు జయంతి వేడుకలు సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించిన బీసీ సమన్వయ కమిటీ బాపట్ల జిల్లా కన్వీనర్ మాచవరం శ్రీనివాసులు, బీసీ సమన్వయ సంచార జాతుల రాష్ట్ర నాయకులు చల్లారామయ్య,గిరిజన యానాదుల సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి ఏకశిరి నరసింహారావు, బీసీ సమన్వయ కమిటీ జిల్లా చైర్మన్ ఉప్పాల మురళి గౌడ్, బీసీ సమన్వయ కమిటీ బాపట్ల కన్వీనర్ దేవరపల్లి చెంచు బాబు, చల్ల చిరంజీవి, భారీగా బాపట్ల కర్లపాలెం పట్నం ప్రజలు చిన్నారులు అల్లూరి సీతారామరాజు కి ఘన నివాళులర్పించారు, జోహార్ సీతారామరాజు కి జోహార్,

## పేదల కోసం తన ప్రాణాన్ని త్యాగం చేసిన మహోన్నతమైన
## వ్యక్తి అల్లూరి సీతారామరాజు జయంతి వేడుకలు బీసీ
## సమన్వయ కమిటీ జిల్లా అధ్యక్షుడు ఉప్పాల మురళి గౌడ్

(శుభోదయం న్యూస్) బాపట్ల జిల్లా : పట్టణంలో అల్లూరి సీతారామరాజు జయంతి వేడుకలు



సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించిన, బీసీ సమన్వయ కమిటీ బాపట్ల జిల్లా అధ్యక్షులు ఉప్పాల మురళి గౌడ్, సంచార జాతుల రాష్ట్ర నాయకులు చల్ల రామయ్య, బీసీ సమన్వయ కమిటీ బాపట్ల కన్వీనర్ దేవరపల్లి చెంచు బాబు, బీసీ నాయకులు చల్ల చిరంజీవి, భారీగా బాపట్ల పట్నం ప్రజలు అల్లూరి సీతారామరాజు కి ఘన నివాళులర్పించారు, జోహార్ సీతారామరాజు కి జోహార్,

## మన్యం దొర గిరిజనుల ఆశాజ్యోతి అల్లూరి
## సీతారామరాజు జయంతి వేడుకలు ఘనంగా
## బిసి వెనకపడ్డ వర్గాల నాయకులు చల్లా రామయ్య



(శుభోదయం న్యూస్) బాపట్ల జిల్లా : పట్టణంలో అల్లూరి సీతారామరాజు జయంతి వేడుకలు సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించిన సంచార జాతుల రాష్ట్ర నాయకులు చల్ల రామయ్య బీసీ సమన్వయ కమిటీ జిల్లా అధ్యక్షులు ఉప్పాల మురళి గౌడ్ బీసీ సమన్వయ కమిటీ బాపట్ల కన్వీనర్ దేవరపల్లి చెంచు బాబు చల్ల చిరంజీవి భారీగా బాపట్ల పట్నం ప్రజలు అల్లూరి సీతారామరాజు కి ఘన నివాళులర్పించారు జోహార్ సీతారామరాజు కి జోహార్,

## ఏఐవైఎఫ్ జాతీయ మహాసభలను జయప్రదం చేయండి
## సిపిఐ కార్యదర్శి పెద్దు వాసుదేవరావు పిలుపు




గన్నవరం, నియోజకవర్గ ఇన్చార్జ్ - సురేష్ (శుభోదయం న్యూస్) మే 07: దేశంలో యువతకు ప్రతి సంవత్సరం రెండు కోట్లు ఉద్యోగాలు ఇస్తామన్న మోదీ హామీని నిలబెట్టుకోవాలని గన్నవరం నియోజకవర్గ సిపిఐ కార్యదర్శి పెద్దు వాసుదేవరావు అన్నారు. బుధవారం గన్నవరం పట్టణంలో గల స్థానిక సిపిఐ కార్యాలయంలో ఏ ఐ వై ఎఫ్ జాతీయ మహాసభల గోడ పత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిజెపి పాలనలో దేశాన్ని వెట్టి చాకిరి వ్యవస్థ వైపుకు తీసుకు వెళుతుందని విమర్శించారు. దేశంలో యువతకు చాలీచాలని జీతంతో జీవిస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వానికి నిరుద్యోగం నిర్మూలన అందించాలనే సంకల్పన లేదని ఆయన విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం రైల్వే రంగంలో 15 లక్షల ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని,వాటిని భర్తీ చేయాలి,రైతులు గిట్టుబాటు ధర లేక తమ పిల్లలను వ్యవసాయం వైపు చూడకుండా అప్పులు చేసి ఉన్నత చదువులు చదివించినప్పటికీ అందుకు తగ్గ ఉద్యోగ ఉపాధి అవకాశాలు లేవని ఆయన పేర్కొన్నారు. కేంద్రంలో బిజెపి ఎన్డీఏ సర్కార్ అండ దండలతో ఆర్ఎస్ఎస్ సంఘం పరివార్ సంస్థలు ,దేశంలో మతకల్లోలాలు కుమ్మలాటలు సృష్టిస్తున్నాయని విమర్శించారు . ప్రజా సమస్యల నుంచి పక్కదోవ పట్టించడానికి హిందూ ముస్లిం విభజన విద్వేషాలు రగిలించి మారణ హోమం సృష్టిస్తుందని అన్నారు. జాతుల మధ్య సమస్య సృష్టించి హింసా కాండతో మణిపూర్ ఇప్పుడు కూడా అగ్నిగుండంగా మారిందని, ఈ మణిపూర్ లో ఇరు వర్గాలకు చెందిన వందలాది మంది మరణించారని అన్నారు. ప్రధాని మోడీ ఒక్కసారి కూడా మణిపూర్ లో పర్యటించిన పాపనా పోలేదని విమర్శించారు ఈ నెల 15 నుండి 18 వరకు తిరుపతిలో జరిగే ఏఐ వైఎఫ్ జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో కట్టవరపు విజయరావు, నూతక్కి మోహన్ రావు,ధీరజ్ లోకేష్, చరణ్. బాబు తదితరులు పాల్గొన్నారు

## తన పేరు చెప్పి డబ్బులు వసూలు చేస్తే సహించేది లేదు ఎమ్మెల్యే చిర్రి బాలరాజు హెచ్చరిక



శుభోదయం న్యూస్, జీలుగుమిల్లి: గత పది రోజుల నుండి తన పేరు చెప్పి కిందిస్థాయిలో కొంతమంది నాయకులు ఉద్యోగాలు ఇప్పిస్తామని, ఇష్టమైన చోటికి బదిలీలు చేయిస్తామని , ప్రమోషన్లు ఇప్పిస్తామంటూ, కార్యాలయంలో పనులు చేయిస్తామంటూ, అసాంఘిక కార్యక్రమాలైనా పేకాట, కోడిపందాలు పేరుతో డబ్బులు వసూలు చేస్తూ అక్రమాలకు పాల్పడితే సొంత పార్టీ నాయకులునైనా సహించేది లేదని పోలవరం



శాసనసభ్యులు చిర్రి బాలరాజు హెచ్చరించారు. బుధవారం మండలంలోని బర్రింకలపాడు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జనసేన జిల్లా కార్యదర్శి గడ్డమణుగు రవికుమార్ తో కలసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత కొన్ని రోజుల నుండి ప్రతిష్టను దెబ్బతీసేందుకు కొంతమంది నాయకులు అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నారనే ఫిర్యాదులు తన దృష్టికి చాలా వచ్చాయని, ఇందుకు కొంతమంది అధికారులు కూడా సహకరిస్తున్నట్లు చాలా ఆరోపణలు ఉన్నాయన్నారు. తన పేరు చెప్పి ఇలాంటి చర్యలకు పాల్పడితే అధికారులను సైతం సస్పెండ్ కు గురవుతారని హెచ్చరించారు. తన లక్ష్యం ఎప్పుడు పోలవరం ప్రజల అభివృద్ధికే అని గుర్తు చేశారు. ఇలాంటి సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకునేందుకు టోల్ ఫ్రీ నెంబర్ 89789 89476 అను వాట్సాప్ నెంబర్ కు ఇలాంటి అవినీతి అక్రమాలకు సంబంధించి, ప్రజా సమస్యల గురించి సమాచారం అందించవచ్చు అని ఎమ్మెల్యే అన్నారు. అంతేకాకుండా మండల స్థాయిలో ఫిర్యాదుల బాక్స్ కూడా ఏర్పాటు చేస్తానని అన్నారు. అనంతరం మన్య వీరుడు అల్లూరి సీతరామరాజు వర్ధంతిని ఘనంగా నిర్వహించి ఆయనకు నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జనసేన మండల అధ్యక్షులు పసుపులేటి రాము, జనసేన గ్రామ పార్టీ అధ్యక్షులు కోల మధు తదితరులు పాల్గొన్నారు.

## దాసు సంక్షేమ సంఘం అధ్యక్షులను అభినందించిన ఎమ్మెల్యే



శుభోదయం న్యూస్, జీలుగుమిల్లి: మండల కేంద్రం జీలుగుమిల్లి నూతన దాసు సంక్షేమ సంఘానికి అధ్యక్ష కార్యదర్శులుగా ఏకగ్రీవంగా ఎన్నికైన పాముల వరప్రసాద్, జెట్టి రామకృష్ణ లను పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు, జనసేన జిల్లా కార్యదర్శి గడ్డమణుగు రవికుమార్ అభినందనలు తెలిపారు. బుధవారం మండలంలోని బర్రింకలపాడు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ప్రసాద్ రామకృష్ణ ఎమ్మెల్యే బాలరాజును కలిశారు. ఈ సందర్భంగా ఇరువురిని అభినందిస్తూ సంఘం అభివృద్ధికి, సంక్షేమానికి, కుటుంబ కష్టసుఖాలలో తోడుండాలని సూచించారు. అంతేకాకుండా దాసు సంక్షేమ సంఘానికి అండగా ఉంటామని ఎమ్మెల్యే చిర్రి అన్నారు. ఇందుకు అధ్యక్ష కార్యదర్శుల వరప్రసాద్ రామకృష్ణ లకు ఎమ్మెల్యే బాలరాజు, రవికుమార్ కు కృతజ్ఞతలు తెలియజేసుకున్నారు.

## : టంగుటూరు రూరల్ పరిధిలో విద్యుత్ అధికారుల ఏకస్మిక తనిఖీలు!

## భారీగా విధించిన జరిమానాలు



టంగుటూరు మండల రిపోర్టర్ వెంకటేశ్వర్లు టీ (శుభోదయం న్యూస్) :- టంగుటూరు రూరల్ పరిధిలో విద్యుత్ అధికారులు బుధవారం ఆకస్మిక తనిఖీలు చేయడం జరిగింది. ఈ క్రమంలో 41 బృందాలుగా ఏర్పడి 2,320 గృహ సముదాయాలను 44 వాణిజ్య సముదాయాలను తనిఖీ చేసినట్లు స్థానిక సంబంధిత అధికారులు తెలిపారు. 174 సర్వీసుల్లో అవకతవకులు ఉన్నట్లు గుర్తించామన్నారు. అడిషనల్ లోడ్స్ 174 సర్వీసులకు 4,85,400/- జరిమానా విధించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ ఈఈ ఉషారాణి ఒంగోలు ఈఈ హరిబాబు శ్రీకాంత్ పాండురంగారావు డిపిడిఈఈ శ్రీనివాసరావు ఒంగోలు పరిధిలోని ఏఈ డబ్ల్యూలు పాల్గొనడం జరిగిందని సంబంధిత అధికారులు తెలియజేయడం జరిగింది.

## శ్రీరామ్ వారి వివాహ వేడుకలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కదిరి బాబురావు



పామూరు మండలం రిపోర్టర్ బండి రమేష్ (శుభోదయం న్యూస్):సిఎస్ పురం గ్రామానికి చెందిన శ్రీరామ్ శ్రీనివాసులు అన్న గారి కుమారుడు నవీన్, నాగజ్యోతి ల వివాహ వేడుక బుధవారం పామూరు లోని పువ్వాడి రాధాకృష్ణ ఫంక్షన్ హాల్ లో జరిగింది. ఈ వివాహ వేడుక లో కనిగిరి మాజీ ఎమ్మెల్యే వైసీపీ విశాఖపట్నం పార్లమెంట్ పరిశీలకులు కదిరి బాబురావు గారు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి వివాహ శుభాకాంక్షలు తెలియజేశారు.

## స్ఫూర్తి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో బోరు బావుల త్రవ్వకాలు!



టంగుటూరు మండల రిపోర్టర్ వెంకటేశ్వర్లు టీ (శుభోదయం న్యూస్) :- స్థానిక అంబేద్కర్ నగర్ 13 14 వార్డుల్లో ప్రజల నీటి అవసరాన్ని గుర్తించి స్థానిక స్ఫూర్తి స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో బుధవారం 2 బోరు బావుల త్రవ్వకాలు గావించడం జరిగింది. ఈ సందర్భంగా సంస్థ గౌరవాధ్యక్షులు ఇన్కమ్ టాక్స్ ఆఫీసర్ బొడ్డు వెంకటేశ్వరరావు మాట్లాడుతూ పేద ప్రజల నీటి కష్టాలు తొలగించడానికి తమ సంస్థ ఎప్పుడూ ముందుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా ప్రాంత వార్డు సభ్యులు ప్రజలు పాల్గొనడం జరిగింది.

## బాల్య వివాహాలను అరికట్టేందుకు కృషి చేయాలి



శుభోదయం న్యూస్ : జీలుగుమిల్లి బాల్య వివాహాలను అరికట్టేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని అంగన్వాడి సూపర్వైజర్ లక్ష్మీదేవమ్మ ఇబ్బందికి ఆదేశించారు. మండలంలోని జీలుగుమిల్లి, దాట్లవారిగూడెం, తాటియాకులగూడెం పలు అంగన్వాడి సెంటర్లో కిషోర బాలిక వికాసం పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా లక్ష్మీ దేవమ్మ మాట్లాడుతూ బాల్య వివాహాలను అరికట్టేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. అసభ్యకరంగా ప్రవర్తించే పురుషుల పట్ల బాలికల అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. మండల వ్యాప్తంగా మే 2 నుంచి జూన్ 10 వరకు కిషోర బాలిక వికాసం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు. ఈ సందర్భంగా వయసు ఉన్న బాలికలను ఒకచోటకు తీసుకొచ్చి ఆరు రకాల అంశాలపై శిక్షణ ఇవ్వనున్నట్లు ఆమె తెలిపారు. కార్యక్రమంలో అంగన్వాడి వర్కర్లు తెల్లం ఎస్తేరు, సరళ, పూర్ణావతి, ఆరోగ్య సిబ్బంది, మహిళా పోలీస్, వెలుగు వివో ఏలు తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా మాజీ ముఖ్యమంత్రి

### దామోదరం సంజీవయ్య 53 వర్ధంతి ని నిర్వహించిన కర్కనాగరాజు



తెలంగాణ స్టేట్ బ్యూరో, దొమ్మాటి శివకుమార్, (శుభోదయం న్యూస్), మే 7 :ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ 2వ ముఖ్యమంత్రి, మొదటి దళిత ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య 53వ వర్ధంతిని పురస్కరించుకొని ఈ రోజు గ్రేటర్ హైదరాబాద్ అల్ ఇండియా అంబేద్కర్ యువజన సంగం అధ్యక్షులు కర్క నాగరాజు ఆధ్వర్యంలో మూసాపేట్ గూడ్స్ షెడ్ రోడ్డు లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర దళిత నాయకులు దళిత రత్న అవార్డు గ్రహీత కర్క పెంటయ్య విచ్చేసి సంజీవయ్య చిత్రపటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ దామోదరం సంజీవయ్య కర్నూల్ జిల్లా లో ని మారు మూల గ్రామంలో ఒక పేద దళిత కుటుంబంలో పుట్టి ముఖ్యమంత్రి స్థాయికి ఎదిగి నిరాడంబరంగా అత్యంత సామాన్య జీవితాన్ని కొనసాగించారని వారు రాష్ట్రానికి చేసిన సేవలు చిరస్మరణీయంగా నిలిచాయని వారు తెలిపారు. దామోదరం సంజీవయ్య ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రెండవ ముఖ్యమంత్రి, తొలి దళిత ముఖ్యమంత్రి. సంయుక్త మద్రాసు రాష్ట్రములో ఆంధ్ర రాష్ట్రములో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రములో కేంద్ర ప్రభుత్వములో అనేక మార్లు మంత్రి పదవిని నిర్వహించాడు. రెండుసార్లు అఖిల భారత కాంగ్రేస్ కమిటీ అధ్యక్షుడు అవడము కూడా ఈయన ప్రత్యేకతల్లో ఒకటి ఈయన కాంగ్రేసు పార్టీ తొలి దళిత అధ్యక్షుడు కూడా. 38 సంవత్సరాల పిన్న వయసులో ముఖ్యమంత్రి అయిన ఘనత ఈయనకే దక్కింది అని వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అంబేద్కర్ అమరజ్యోతి అసోసియేషన్ మాజీ అధ్యక్షులు కర్క డాకయ్య, కాంగ్రెస్ నాయకులు జి.రాజు, బీజేపీ నాయకులు శివరాజ్, అల్ ఇండియా అంబేద్కర్ యువజన సంగం మూసాపేట్ డివిజన్ అధ్యక్షులు కర్క మహేష్, దొమ్మాటి శివకుమార్,కార్మిక నాయకులు జగన్, శివ, బొమ్మర్ది దశరథ్, సతీష్ రెడ్డి,సింహాచలం, భరత్,పాషా తదితరులు పాల్గొన్నారు.

## నేడు వాసవీ మాత జయంతి వేడుకలు



మంగపేట, మండల రిపోర్టర్ - తులసి (శుభోదయం న్యూస్):కమలాపురం రామాలయం దేవాలయంలో పాల్గొన్న గౌరవ ములుగు జిల్లా అధ్యక్షులు సిద్ధం శెట్టి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నేడు మంగపేట మండలం లోని కమలాపురం గ్రామం శ్రీ సీతారామ దేవాలయం లో వాసవి మాత జయంతి అంగరంగ వైభవంగా జరిగింది.. ఉదయం నుండే మండలం లోని వివిధ గ్రామాల ఆర్య వైశ్య బంధువులు కుటుంబ సమేతంగా విచ్చేసి శ్రీ వాసవీ మాత కు వ్రతాలు కుంకుమ పూజలు అభిషేకాలు అర్చనలు చేయటం జరిగింది... అనంతరం భోజనాలు చేసినారు... ఈ కార్యక్రమం లో ములుగు జిల్లా ఆర్య వైశ్య సంఘం గౌరవ అధ్యక్షులు సిద్ధం శెట్టి.. శ్రీనివాసరావు జిల్లా కార్యదర్శి ఆనంతుల క్రిష్ణమూర్తి మంగపేట మండలం ఆర్య వైశ్య సంఘం అధ్యక్షులు సిద్ధం శెట్టి కనకారావు ప్రధాన కార్యదర్శి ఆనంతుల రవి గుప్తా కోశాధికారి సింగిరికొండ శ్రీనివాస్ వివిధ గ్రామాల వ్యాపారస్థులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి వాఖ్యలను తీవ్రంగా టీఎస్ యుటిఎఫ్ ఖండిస్తున్నాం టీఎస్ యుటిఎఫ్ గడ్డం శ్రీనివాస్



మంగపేట, మండల రిపోర్టర్ - తులసి (శుభోదయం న్యూస్): రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర ఆత్మగౌరవాన్ని కించపరిచేలా, తెలంగాణ ప్రజలను ఢిల్లీలో దొంగలుగా చూస్తున్నారని, ఉద్యోగులు ప్రజల అభివృద్ధిని అడ్డుకుంటున్నారనే, నా దగ్గర నన్ను కోసినా రూపాయి లేదు అని ...ఏం చేసుకుంటారు చేసుకోండి..అనే విధంగా వాఖ్యలు చేయడాన్ని టీఎస్ యుటిఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి గడ్డం శ్రీనివాస్ తీవ్రంగా ఖండిస్తున్నారు..ఉద్యోగులు, ఉపాధ్యాయులు తెలంగాణ విద్య అభివృద్ధికి, సంక్షేమపథకాలకు, సమాజ మంచి సంక్షేమానికి వ్యతిరేకం ఎన్నటికీ కాదు. ప్రజలు పాలకులకు అధికారాన్ని అప్పగించింది ప్రజలందరీ బాగోగుల కోసమే. ఉద్యోగులు కూడా ప్రజలలో భాగమేననే విషయాన్ని ముఖ్యమంత్రి గుర్తుంచుకోవాలి. ముఖ్యంగా ఉపాధ్యాయులు దాచుకున్న జి.పి.ఎఫ్, టిఎస్జిఎల్ఐ లలో తాము దాచిపెట్టుకున్న సొమ్మును ప్రభుత్వం తిరిగి ఇవ్వకుండా సంవత్సరాలుగా పెండింగ్ లో ఉంచడం మరియు 30 ఏళ్ళకు పైగా ప్రభుత్వ ఉద్యోగిగా ప్రభుత్వానికి సేవలు అందించి రిటైర్డ్ అయిన పెన్షనరీ గార్లకు తిరిగి గ్రాడ్యుయేటి, నెలవారి పెన్షన్లను, ప్రయోజనాలను చెల్లించాలని.. సరెండర్ లీవ్ లను, మెడికల్ లీవ్లను, ఇతరత్రా పెండింగ్ బిల్లులను, పెండింగ్లో ఉన్న 5 డిఏలను, పిఆర్సి ను ఎప్పటికప్పుడు ఇవ్వాలని డిమాండ్ చేసాము తప్ప.... ప్రభుత్వం ఉద్యోగులు అదనపు బోనస్ లను ఇవ్వాలని ఉద్యమాలు చేస్తున్నారని ప్రజలకు, సమాజానికి తప్పుదోవ పట్టించే విధంగా ముఖ్యమంత్రి గారు అసత్యాలను మాట్లాడడం శోచనీయం.న్నికల సందర్భంగా కాంగ్రెస్ మ్యానిఫెస్టోలో పొందుపరిచిన హామీలను డిమాండ్లను మా ప్రభుత్వం వచ్చాక 15 రోజులలో పూర్తి చేస్తామని మేనిఫెస్టోలో పేర్కొనగా నేటికీ 16 నెలలు గడుస్తున్నప్పటికీ ఎటువంటి ఫలితం లేదు కాబట్టి దీనిపై నేడు ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలు ఉద్యమిస్తున్నవి. ప్రభుత్వం గత పదిహేను నెలలుగా అనేక మార్లు ఉద్యోగ జె.ఎ.సి.తో చర్చలు జరిపి పరిష్కరిస్తామని చెప్పి నేడు ఉద్యోగులకు మొండి చెయి చూపెడుతూ వంచిస్తున్నది. ఉద్యోగ జె.ఎ.సి. ప్రభుత్వం ముందు పెట్టిన 57 డిమాండ్లలో సుమారు 40 డిమాండ్లు ఆర్థికేతరమైనవే. సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం వేసిన మంత్రుల ఉప కమిటీ అనేది పేరుకే మిగిలిపోయింది. రాష్ట్రం ఆర్థికంగా దివాళ తీయడానికి ప్రభుత్వ పాలకులే బాధ్యత వహించాలి. కానీ పాలకులు ప్రచారాల పేర్ల మీద, హెలికాప్టర్ల ప్రయాణాల మీద పెడుతున్న అడ్డగోలు ఖర్చులను తగ్గించి ఆర్థిక పరిస్థితులను మెరుగు పరచకుండా సామాన్య, మధ్యతరగతి ఉద్యోగుల హక్కులకు భంగం కలిగించే విధంగా వ్యవహరించడం సరైనది కాదు.ఉద్యోగులను బెదిరించి, ప్రజలకు ఉద్యోగులకు మధ్య చిచ్చుపెట్టి బాధ్యతల నుండి తప్పించుకొనే ప్రయత్నంలో భాగంగానే ముఖ్యమంత్రి గారు ఉద్యోగులపై అసంబద్ధ వాఖ్యలు చేశారు. ఉద్యోగులుగా న్యాయపరంగా రావాల్సిన హక్కుల కోసం నిరంతరం పోరాడుతాము. ప్రజల సంక్షేమానికి, హక్కులకై నిలబడతామని టీఎస్ యుటిఎఫ్ తెలుపుతున్నది.టీఎస్ యుటిఎఫ్ మండపేట మండల జిల్లా శాఖ

## టిఆర్ఎస్వి ఆధ్వర్యంలో ఉచిత మెడికల్ క్యాంపు



మంగపేట, మండల రిపోర్టర్ - తులసి (శుభోదయం న్యూస్): టిఆర్ఎస్వి ములుగు జిల్లా నాయకుడు దుర్గం రాజ్ కుమార్ ఆధ్వర్యంలో మెడికల్ క్యాంపు నిర్వహించడం జరిగింది ఈ వైద్య శిబిరానికి దాదాపు వివిధ గ్రామాల నుండి చాలామంది వృద్ధులు పెద్దలు ప్రజలు అధిక సంఖ్యలో ఉచిత వైద్య శిబిరానికి వచ్చి తమ తమ ఆరోగ్య పరిస్థితులను డాక్టర్లకు వివరించారు.. ఈ ఉచిత వైద్య శిబిరంలో బిపి షుగర్ వివిధ రకాల టెస్టులు చేయడం జరిగింది. అలాగే వివిధ రకాల అనారోగ్య బాధితులకు వారికి తగిన మందులను డాక్టర్లు ఉచితంగా ఇవ్వడం జరిగింది..అదేవిధంగా వాళ్లకు కళ్ళు చెక్ అప్ చేయడం జరిగింది మరియు పేషెంట్స్ కి మందులు ఇవ్వడం జరిగింది మరియు షుగర్, ఈసీజీ, , అనేక వ్యాధులకు చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు మరియు బుట్టాయిగూడెం మాజీ సర్పంచ్ కావేరి పద్మ చిన్ని కృష్ణ, కావేరి నర్సింగరావు, కుమ్మరి నర్సింగరావు నాగార్జున రామారావు నర్సింగరావు రాజు బైరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఒక భారతీయుడుగా నేను గర్వపడుతున్నాను

### బి ఆర్ ఎస్ కన్నాయిగూడెం సోషల్ మీడియా కావిరి అంజన్ రావు



మంగపేట, మండల రిపోర్టర్ - తులసి (శుభోదయం న్యూస్):ఉగ్రవాదం మరియు ఉన్మాదం ఏ రూపంలో ఉన్నా.. ఏ దేశంలో ఉన్నా.. ప్రపంచ మానవాళికి నష్టం కలిగించేదే తప్ప లాభం చేకూర్చేది కాదు. ఉగ్రవాదం అంతం కావాల్సిందే. ఈ విషయంలో పాజిటివ్ గా ఆలోచించే ప్రపంచ శక్తులన్నీ ఏకమై, ఉగ్రవాదాన్ని అంతమొందిస్తేనే శాంతి సామరస్యాలు నెలకొంటాయి.భారత సైన్యం ఎంత వీరోచితంగా దాడులు చేసిందో అంతే అప్రమత్తంగా వుండి దేశ రక్షణలో మేమెవరికి తీసిపోము అన్నట్టుగా వారికి శక్తి సామర్థ్యాలుండాలని భగవంతున్ని ప్రార్థిస్తున్నానుబి ఆర్ ఎస్ పార్టీ కన్నాయిగూడెం మండల సోషల్ మీడియా కావిరి అంజన్ రావు.

## ఎఫ్ ఎస్ సి ఎ సభ్యుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



వలిగొండ మండల రిపోర్టర్ (శుభోదయం న్యూస్):గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతు ఇటీవలే మరణించిన సభ్యుడు,మాజీ అధ్యక్షుడు కొంతం అంజిరెడ్డి కుటుంబాన్ని ఎఫ్ ఎస్ సి ఎ సంఘ సభ్యులుపరామర్శించడం జరిగింది.ఈ సందర్భంగా వారి కూతురు కొంతం హర్షిత పేరున ఎఫ్ ఎస్ సి ఏ సంఘము తరుపున 87,000/వెల రూపాయలను ఫిక్సడ్ డిపాజిట్ చేసి వారి కుటుంబానికి అందచేశారు,భవిష్యత్ లో వారి కుటుంబానికి అన్ని విదాల సహాయ సహకారాలను అందిస్తామని అండగా ఉంటామని భరోసా కల్పించారు.ఈ కార్యక్రమంలో ఎఫ్ ఎస్ సి ఎ అధ్యక్షులు కొండూరు బాలరాజు,గౌరవ సలహాదారులు పబ్బు ఉపేందర్ బోస్, ప్రధాన కార్యదర్శి గంజి చండిప్రసాద్, కుంభం వెంకటపాపిరెడ్డి, ఐటిపాముల ప్రభాకర్, ఐటిపాముల రవీంద్ర,యానాల సత్యనారాయణ రెడ్డి,కూర శ్రీనివాస్, బోళ్ల నాగరాజు, వెల్లంకి మురళి, కీర్తి రమేష్,పోలేపాక భిక్షపతి, పబ్బు స్వామి తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా వెంకటేశ్వర స్వామి కళ్యాణం



వలిగొండ మండల రిపోర్టర్ (శుభోదయం న్యూస్):యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని వెలువర్తి గ్రామంలో గల శ్రీ భూదేవి శ్రీదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి 12వ వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా బుధవారం శ్రీ స్వామి వారి కళ్యాణం అత్యంత వైభవంగా భక్తుల కన్నుల పండుగ నిర్వహించారు. బ్రహ్మోత్సవాలలో భాగంగా గణపతి పూజ, పుణ్యాహవాచనం, రక్షాబంధనం, హోమం, పూర్ణాహుతి తదితర కార్యక్రమాలను వేద పండితులు పోగులకొండ ఆదిత్య శర్మ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం దేవాలయ పాలకమండలి స్వామి వార్లను కళ్యాణ వేదిక పైకి తోడుకొని రాగా వేద మంత్రోచ్ఛరణలతో మంగళ వాయిద్యాల చప్పుళ్ల నడుమ స్వామి వారి కళ్యాణం అత్యంత భక్తి శ్రద్ధలతో, భక్తులకు కన్నుల పండుగగా నిర్వహించారు .దేవాదాయ పాలకమండలి సభ్యులు స్వామివార్లకు పట్టు వస్త్రాలను సమర్పించారు. అనంతరం భక్తులకు అన్నదాన ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ చైర్మన్ గంజి అశోక్, ధర్మకర్తలు ఎడవల్లి శివలక్ష్మి, రవ్వ నరేందర్, మల్లం హరి ప్రసాద్, కలువల లింగస్వామి, గ్రామ ప్రజలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## దేశానికి తెలంగాణ ఆర్ టిసి రోల్ మోడల్: పొన్నం



కరీంనగర్: గత ప్రభుత్వం ఆర్టిసినీ నిర్వీర్యం చేస్తే తాము ఆర్టిసిని నిలబెట్టామని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఆర్ టిసికి ప్రతి నెల ప్రభుత్వం 330 కోట్లు చెల్లిస్తుందని వెల్లడించారు. దుద్దేడ టోల్ గేట్ నుండి సిద్దిపేట కలెక్టరేట్ వరకు కరీంనగర్ డిపో ఆర్టీసీ బస్సు లో మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రయాణం చేశారు ఆర్ టిసి బస్సులో ప్రయాణం చేసి తమ సమస్యలు అడిగి తెలుసుకోవడంపై ప్రయాణికుల హర్షం వ్యక్తం చేశారు. బస్సులో ప్రయాణిస్తున్న మహిళలతో పొన్నం ముచ్చటించారు. వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. మహా లక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఆర్టిసిలో అందుతున్న ఉచిత ప్రయాణంపై ఆరా తీశారు. ఉచిత ప్రయాణంపై మంత్రి పొన్నం ప్రభాకర్ మహిళా ప్రయాణికులు సంతోషాన్ని వ్యక్తం చేశారు. కరీంనగర్ డిపో కి చెందిన ఎక్స్ ప్రెస్ బస్సులో చాలా వరకు మహిళా ప్రయాణికులు ఉండడంతో మహా లక్ష్మి పథకాన్ని మహిళా ప్రయాణికులు చాలా బాగా ఉపయోగించుకుంటున్నారని కొనియాడారు. ఆర్టిసి కొత్త బస్సులు కొనుగోలు చేశామని దేశానికి తెలంగాణ ఆర్ టిసి రోల్ మోడల్ గా నిలుస్తుందని పొన్నం మెచ్చుకున్నారు. తమకు బస్సులో ఉచిత ప్రయాణం వల్ల చాలా డబ్బులు ఆదా అవుతున్నాయని, రాష్ట్రంలో ఎక్కడికి వెళ్ళాలన్న ఉచితంగా ప్రయాణం చేస్తున్నామని మహిళలు ఆనందాన్ని వ్యక్తం చేశారన్నారు. విద్యార్థులతో మాట్లాడారని, బాగా చదువుకోవాలని సూచించారు. ఆర్టిసి డ్రైవర్, కండక్టర్ తో మాట్లాడి, ఆర్టిసి సమస్యలు పరిష్కారం చేస్తామని పొన్నం హామీ ఇచ్చారు. నిన్న జెఎసి నాయకులతో జరిగిన సమావేశంలో కూడా చెప్పామని, సమ్మెపై వెనక్కి తగ్గి ప్రయాణికులకు ఇబ్బందులు లేకుండా చూసినందుకు ఆర్ టిసి ఉద్యోగులకు పొన్నం ధన్యవాదాలు తెలిపారు.

## అందుకే ఎల్ఇటి క్యాంపుపై తొలి దాడి చేశాం: రక్షణ శాఖ



ఢిల్లీ: ఉగ్రవాదులకు పాకిస్తాన్ అండగా నిలుస్తుందని విదేశాంగ సెక్రటరీ విక్రమ్ మిస్త్రీ తెలిపారు. ఏప్రిల్ 22న పహల్గామ్ లో భారత పర్యటకులపై ఉగ్రదాడి జరిగిందని, ఈ దాడిలో 26 మంది కన్నుమూశారని తెలిపారు. ఆపరేషన్ సిందూర్ పై భారత విదేశాంగ శాఖ, రక్షణ శాఖ ప్రెస్ మీట్ నిర్వహించింది. ఈ ఉగ్రదాడి వెనుక లాష్కరే తోయిబా కుట్ర ఉందని మండిపడ్డారు. లాష్కరే తోయిబా అనుబంధ సంస్థ టిఆర్ఎఫ్ ఈ దాడి చేసిందని విక్రమ్ స్పష్టం చేశారు. దాడి చేశామని సోషల్ మీడియాలో టిఆర్ఎఫ్ ప్రకటించిందన్నారు. ఉగ్రవాదులకు పాకిస్తాన్ అండగా నిలువడంతో ఆ దేశంపై దౌత్య, వాణిజ్య పరమైన ఆంక్షలు విధించామన్నారు. చాలా కాలం నుంచి పాకిస్తాన్ ఉగ్రవాదులను ప్రోత్సహిస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. జమ్మూ కశ్మీర్ లో అభివృద్ధిని అడ్డుకునేందుకే ఉగ్రదాడి జరిగిందని, కశ్మీర్ ఆర్థికాభివృద్ధిని అడ్డుకునేందుకు తీవ్రవాదులు దాడి చేశారని మిస్త్రీ పేర్కొన్నారు. నియంత్రణ రేఖ నుంచి 30 కిలోమీటర్ల దూరంలో ఉన్న ముజఫరాబాద్ లోని ఎల్ఇటి క్యాంపుపై తొలి దాడి చేశామని రక్షణ శాఖ అధికారులు వెల్లడించారు. ఎల్ఓసిలోని బింబల్ క్యాంపులో దాడి చేశామని, ఇక్కడే లాష్కరే తోయిబా ఉగ్రవాదులకు ట్రైనింగ్ దుయ్యబట్టారు. పాకిస్తాన్ లోని సర్జల్ క్యాంపుపై దాడి చేశామని, సర్జల్ క్యాంప్ ఎల్ఓసికి 8 కిలోమీటర్ల దూరంలో ఉందని, మురిద్కే క్యాంపుపై దాడి చేశామని, ఇక్కడ నుంచి ముంబై పేలుళ్లకు ప్లాన్ చేశారని, కసబ్ ఇక్కడే ట్రైనింగ్ తీసుకున్నారని రక్షణ శాఖ అధికారులు వివరించారు. జమ్ముకశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లాకు కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఫోన్ చేశారు. సరిహద్దులో భద్రతపై ఒబర్ అబ్దుల్లాతో అమిత్ షా చర్చించారు. ప్రజల కోసం అన్ని భద్రతా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పహల్గమ్ ఉగ్రదాడికి ప్రతీకారంగా పాకిస్తాన్ ఉగ్ర స్థావరాలను లక్ష్యంగా చేసుకొని భారత వాయు సైన్యం బాంబులతో దాడి చేయడంతో వంద మంది తీవ్రవాదులు హతమైనట్టు సమాచారం.

## నగరంలో సివిల్ డిఫెన్స్ మాక్ డ్రిల్



హైదరాబాద్: పహల్గామ్‌లో ఉగ్రవాదులు సృష్టించిన మారణకాండకు భారత సైన్యం బుధవారం రాత్రి ప్రతీకారం తీర్చుకున్న విషయం తెలిసిందే. ఆపరేషన్ సింధూర్ పేరుతో తొమ్మిది ఉగ్రవాద స్థావరాలను ధ్వంసం చేసింది. అయితే భారత్‌లో కూడా ప్రతిదాడి జరిగే అవకాశం ఉంది కాబట్టి ప్రజల్లో అవగాహన కల్పించేందుకు అన్ని రాష్ట్రాల్లో మాక్‌డ్రిల్ నిర్వహించాలని కేంద్రం సూచించింది. ఇప్పటికే దేశవ్యాప్తంగా 259 ప్రాంతాల్లో మాక్‌డ్రిల్ జరిగాయి. ఈ నేపథ్యంలో మరికాసేపట్లో హైదరాబాద్‌లో సివిల్ డిఫెన్స్ మాక్ డ్రిల్ జరగనుంది. వైమానిక దాడులపై ప్రజల్లో అవగాహన కల్పించేలా మాక్ డ్రిల్ నిర్వహించనున్నారు. సాయంత్రం 4 గంటల నుంచి 4.30 గంటల వరకూ మాక్ డ్రిల్ నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు. ఈ మేరకు పోలీస్ సైరన్, ఇండస్ట్రియల్ సైరన్లు మోగనున్నాయి. సైరన్లు మోగినప్పుడు ప్రజలంతా ఇండ్లల్లోనే ఉండాలని, రోడ్లపై ఉన్నవాళ్లు సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని అధికారులు సూచించారు. 1971 పాక్‌తో యుద్ధం జరిగినప్పుడు దేశవ్యాప్తంగా.. 1962లో చైనాతో యుద్ధం జరిగినప్పుడు అసోంలో మాక్‌డ్రిల్ నిర్వహించారు.

## ఆపరేషన్ సిందూర్.. రాష్ట్రపతితో ప్రధాని మోడీ భేటీ



న్యూఢిల్లీ: పహల్గామ్ ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత ఆర్మీ చేపట్టి ఆపరేషన్ సిందూర్ నేపథ్యంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ, రాష్ట్రపతి ద్రౌపది ముర్ముతో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఆపరేషన్ సిందూర్ గురించి రాష్ట్రపతికి ప్రధాని వివరించారు. ఈ మేరకు రాష్ట్రపతి కార్యాలయం ఎక్స్ వేదికగా వెల్లడించింది. పాకిస్తాన్, పాకిస్తాన్ ఆక్రమిత కాశ్మీర్ లోని ఉగ్రవాద స్థావరాలపై భారత సాయుధ దళాలు జరిపిన ఖచ్చితమైన దాడుల గురించి తాజా సమాచారం అందించడానికి ప్రధాని మోడీ, రాష్ట్రపతి భవన్‌లో ప్రెసిడెంట్ ద్రౌపది ముర్ముతో సమావేశమయ్యారు. "ప్రధాని, రాష్ట్రపతిని కలిసి ఆపరేషన్ సిందూర్ గురించి వివరించారు" అని ఎక్స్ లో పోస్ట్ చేస్తూ.. ప్రధాని, రాష్ట్రపతి సమావేశమైన ఫోటోలను పంచుకుంది. కాగా, పాకిస్తాన్‌కు చెందిన ఉగ్రవాద సంస్థలైన లష్కరే తోయిబా,జైషే మొహమ్మద్ ప్రధాన కార్యాలయాలు, శిక్షణా కేంద్రాలు సహా తొమ్మిది ప్రదేశాలను లక్ష్యంగా చేసుకుని భారత ఆర్మీ దాడులు చేసింది. 'ఆపరేషన్ సిందూర్' పేరుతో భారత ఆర్మీ మిస్సైల్స్ తో బుధవారం తెల్లవారుజామున ఉగ్రస్తావరాలపై విరుచుకుపడింది. ఈ దాడుల్లో భారీగా ఉగ్రవాదులు మరణించినట్లు తెలుస్తోంది.

# యుద్ధం ఎవరికైనా వినాశ హేతువే!




పహల్గాంలో ఉగ్రవాదుల అమానుష హత్యాకాండ తర్వాత భారత్, పాకిస్తాన్ మధ్య ఓ రకమైన ప్రచ్ఛన్న యుద్ధం నడుస్తోంది. ఈ రెండు దేశాల మధ్య దౌత్యపరమైన యుద్ధంతో మొదలై రెండు దేశాల మధ్య సరిహద్దుల్లో ఉద్రిక్తతలు వరకు దారితీసింది. పాకిస్తాన్ రాజకీయాల్లో పెరుగుతున్న అస్థిరత మూలంగా అంతర్గత, సీమాంతర ఉగ్రవాదం పెరిగిపోయింది. పహల్గాం ఉగ్రదాడి తర్వాత మన దేశం సోషల్ మీడియా మరింత ఉన్మాదంతో రగిలిపోతుంది. అది కొన్ని రాజకీయ పక్షాల లక్ష్యం అయి వుండవచ్చునేమో? కానీ, అది అత్యంత ప్రమాదకరం! పహల్గాం దాడి తర్వాత భారత్ పాకిస్తాన్ దేశాల మధ్య ప్రచ్ఛన్న యుద్ధానికి ప్రధాన కారణం రెండు ప్రభుత్వాలు ఆయా మత ఆధిక్య రాజకీయాలు కలిగి ఉండడం. పహల్గాం దాడి ఎలా జరిగింది? ఎవరు చేశారు? వారిని ఎలా శిక్షించాలి? అనే అంశాలు కశ్మీర్ పోలీసు వ్యవస్థ, కేంద్ర బలగాలపై అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం చూసుకుంటుంది. పహల్గాం దాడి తర్వాత బాధితుల ఇంటర్వ్యూలు అనేకం వచ్చాయి. వాటిలో రెండు పార్శ్వాలు ఉన్నాయి. ఒక మతం వారినే గుర్తించి చంపారనేది ఒక పార్శ్వం అయితే! కశ్మీరీ ముస్లింలు అనేక మంది తమను కాపాడారని చెప్పిన పార్శ్వం రెండవది. ఈ రెండు నిజాలే! ఒకటి మతోన్మాదానికి ప్రతీక అయితే, మరొకటి మత సామరస్యానికి గుర్తు! అయితే అదే సమయంలో పహల్గాంలో ఉగ్రవాద దాడిలో ప్రాణాలు కోల్పోయిన వారిలో హిందువులతో పాటు ముస్లీం పేదలు ఉన్నారు. దీన్ని బట్టి ఉగ్రవాదానికి, దాని చర్యలకు మతం కవచమే కానీ, చర్యలు విషయంలో ఉన్మత్తమే దాని ప్రధాన ఆచరణ అని అర్థం అయింది? ఈ పహల్గాం దాడికంటే ముందు కార్గిల్ యుద్ధం జరిగింది. దీని తర్వాతనే బిజెపి దేశంలో పుంజుకుంది. జమ్మూకశ్మీర్‌లో అయితే ఉగ్రవాదులు, సైన్యం మధ్య దాడులు నిత్యకృత్యం. బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత జరిగిన దాడుల్లో బాలాకోట్, పుల్వామా దాడులు దారుణమైనవి. అవన్నీ దేశంలో బిజెపి బలం పుంజుకోవడానికి, ప్రతిపక్షాలు డిఫెన్స్‌లో పడడానికి రాజకీయ ఆయుధాలుగా మారాయి. గతంలో దాడులు సమయంలో సర్జికల్ స్ట్రైకింగ్‌తో సరిపెట్టు కున్నాం. పహల్గాం దాడి తర్వాత కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం పాకిస్తాన్‌తో అమీతుమీ తేల్చుకుందాం అనే విధంగా ప్రధాని నరేంద్ర మోడీ, హోం మంత్రి అమిత్ షా ప్రకటనలు ఉన్నాయి. అందుకనుగుణంగా దౌత్యయుద్ధం మొదలైంది. ఇరుదేశాల దౌత్యవేత్తలు, పౌరులు ఆయా దేశాలకు వెళ్ళిపోవాలనేది దాని సారాంశం! అంతేకాదు ఇరుదేశాలు సైనికులు సెలవులు రద్దుచేసి సరిహద్దులకు తరలిస్తున్నారు. అదే సమయంలో సింధూ జలాలు పాకిస్తాన్‌కు వదిలేది లేదని, మరో నది నుండి ఒక్కసారే ప్రాజెక్టు నీళ్ళ వరదలా వెళ్ళేలా చేయడం ఇవన్నీ ప్రచ్ఛన్న యుద్ధంలో భాగం కావచ్చును. కానీ, ఇరుదేశాల ప్రచ్ఛన్న యుద్ధంలో నష్టపోయేది అంటూ, ఇటూ సామాన్య ప్రజలే? అయితే, మన బలగాలు అరేబియా సముద్రంలో క్షిపణి పరీక్షలు జరపడంతో, పాకిస్తాన్ మంత్రి హనీఫ్ అబ్బాస్ 130 అణ్వాయుధాలు ఎక్కుపెట్టి ఉన్నామని అనుచిత వ్యాఖ్యలు చేశారు. ఇవన్నీ కూడా ఇరుదేశాలు ఆయుధ పాటవం చూపి ఒకరినొకరు రెచ్చగొట్టుకోవడానికి పనికి వస్తాయి. యుద్ధం ప్రచారానికి బాగానే ఉంటుంది కానీ, అది ఇరుదేశాల సామాన్యుల జీవనసారం లాగేస్తుంది. ఇప్పుడు జరిగే యుద్ధాలేవీ రాజుల కాలంనాటి కత్తుల యుద్ధాలు కావు. ఆ రోజుల్లో బలమైన వాడు రెండు దెబ్బలు కొడితే, బలహీనమైనవాడు ఒక్క దెబ్బనైనా కొట్టేవాడు. కాని, నేడు ఆధునిక కాలం మారణాయుధాలతో పాటు కూటముల ప్రాధాన్యత ఉంటుంది. యుద్ధం ప్రారంభించడం తేలికే, ఆధునిక కాలంలో దాని ముగింపు యుద్ధం మొదలెట్టిన వారి చేతిలో ఉండదు. యుద్ధం గురించి వాగాడంబరాలు పలకడం ఎవరికైనా తేలికనే. కానీ, ఆ యుద్ధం చేయాల్సిన ఇరువైపుల సైనికులు, వారి కుటుంబాలు దినదిన గండంగా బతుకులు, నిత్యం, క్షణక్షణం మనోవేదనతో యుద్ధం అనివార్యం అవుతుంది. మనిషి మనిషిగా శాంతిగా జీవించవలసిన మనిషి అకాల మృత్యువును ఆహ్వానించేదే యుద్ధం. ఆత్మగౌరవం పేరుతో, మత ఉగ్రవాదాల పేరుతో ప్రపంచంలో జరుగుతున్న యుద్ధాలు, మారణహోమం చూసిన తర్వాత ఇరుదేశాలు సంయమనం కోల్పోవడం సరికాదు! యుద్ధం మిత్రుడు మిత్రుడు శత్రువు, శత్రువు శత్రువు మిత్రుడు లాంటి ఎన్నో విషయాలను ముందుకు తెస్తుంది. ఇప్పుడు ఇండియాకు ఇరుగుపొరుగు దేశాలతో పెద్ద సఖ్యత లేదు? పాకిస్తాన్, చైనా, బంగ్లాదేశ్ ఇలా అన్ని మనకు వ్యతిరేక సంకేతాలే? ఇంకా యుద్ధం ప్రక్కనే ఆయుధం వ్యాపారం ఉంటుంది. బేరసారాలు ఉంటాయి. ప్రజల క్షేమం కోసం వెచ్చించాల్సిన నిధులు దారితప్పడం వలన ద్రవ్యోల్బణం పొంచి ఉంటుంది. నిత్యావసర వస్తువుల ధరలు సామాన్యులకు అందనంత స్థాయికి పెరిగిపోతాయి. అది ఒక రకమైన నరకమే? ఇకపోతే ఆధునిక యుద్ధాలు చూద్దాం. ఒకనాడు అమెరికాతో ఢీ అంటే ఢీ అన్న, ప్రచ్ఛన్న యుద్ధం జరిపిన రష్యాతో ఉక్రెయిన్ ప్రారంభించిన యుద్ధం ముగింపు కనపడడం లేదు? ఇక ఇజ్రాయెల్ -పాలస్తీనా మధ్య దశాబ్దాల వైరం ఉంది. హమాస్ సంస్థ ఉనికితో మొదలైన యుద్ధం గాజా గజగజా వణుకుతున్నది. పసిపిల్లల మరణాలు, అవయవాలు తెగిపడుతున్న అమానవీయ దృశ్యాలు నిత్యం చూస్తూనే ఉన్నాం. అమెరికా, రష్యా ప్రచ్ఛన్న యుద్ధం తర్వాత అమెరికాలో సెప్టెంబర్ 11న ప్రపంచ వాణిజ్య భవనాలుపై ఉగ్రదాడి తర్వాత అమెరికా దూకుడుగా ఏకధ్రువ ఆధిపత్యంతో ముందుకు వచ్చింది. పాకిస్తాన్ సహకారంతో ఆఫ్ఘనిస్తాన్‌లో ముల్లా ఒమర్ ప్రభుత్వాన్ని దించేసింది. కువైట్ చమురు బావి వివాదంతో మొదలైన ఇరాక్ యుద్ధంలో రసాయనిక ఆయుధాల నెపంతో ప్రపంచంలో నెంబర్ వన్‌గా ఉన్న అమెరికా సద్దాం హుస్సేన్ రిపబ్లికన్ గార్డులను ఓడించింది. ఎప్పుడు అమెరికా వెన్నంటి ఉండే పాశ్చాత్య దేశాలు అమెరికాను కాదని ఉక్రెయిన్‌కు ఇచ్చిన భరోసా చూశాం. ఇవన్నీ ఆధునిక ప్రపంచంలో యుద్ధాల్లో మొదలైన తాజా పరిణామాలు. కొన్ని బలహీన క్షణాల్లో యుద్ధాలకు దిగిన పాలకులు వెనక్కి రాలేక పతనం అవుతున్న స్థితి చూస్తున్నాం. ఇక రెండు ప్రపంచ యుద్ధాలు తర్వాత భయంకరమైన కరువు పరిస్థితి చూశాం. ఇప్పటికే పాకిస్తాన్‌లో కాస్తా ఎక్కువగా, మన దేశంలో కాస్తా తక్కువగా ధరలు పెరుగుదల ప్రజలకు ప్రాణాంతకంగా మారే అవకాశం ఉంది. స్వేచ్ఛగా, శాంతితో జీవించవలసిన ప్రజలు యుద్ధం వలన వచ్చే కృత్రిమ ఉపద్రవాలను చవిచూడాల్సి వస్తుంది. కనుక ఇప్పుడు మన దేశం, పాకిస్తాన్ యుద్ధ పరిణామాలు దృష్టిలో పెట్టుకొని అడుగులు వేయాల్సిన అవసరం ఉంది. దౌత్యం, లౌక్యంతో మెలిగే పాలకులే ఇప్పుడు ప్రపంచానికి, ప్రజలకు అవసరం.

# ముందడుగు వేయని 'స్టార్టప్'



భారతదేశంలో అధిక శాతం మంది స్వయం ఉపాధి రంగంలో ఉపాధి పొందుతున్నారు. ఇది ప్రపంచంలోనే అత్యధికమని ఐఎస్ఒ నివేదించింది. ఒకరి మీద ఆధారపడకుండా స్వయం ఉపాధి చూసుకోవాలి అని మన నేతలు నిత్యం చేసే ప్రచారాన్ని చూసి ఇది మంచిది అని అనుకోడానికి లేదు. ఎందుకంటే భారతదేశంలో ముఖ్యంగా స్వయం ఉపాధి రంగం దారుణంగా ఉంది. స్వయం ఉపాధి రంగం లో స్థిరపడాలనుకునే వారికి ప్రోత్సాహం ఉండదు. ప్రపంచంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న స్టార్టప్ వ్యవస్థలలో భారతదేశం అగ్రగామిగా ఉండేది. ప్రతి సంవత్సరం వేలాది కొత్త ఆలోచనలతో, వెంచర్లు, ప్రణాళికలు ఉద్భవిస్తున్నాయి. స్టార్టప్ ఇండియా వంటి ప్రభుత్వ చొరవతో ప్రోత్సహించబడిన సహాయక వాతావరణం ఉన్నప్పటికీ, అద్భుతమైన సంఖ్యలో స్టార్టప్‌లు ఒకటి రెండు సంవత్సరాలకు మించి మనుగడ సాగించడంలో పూర్తిగా విఫలమవుతున్నాయి. దాదాపు 80% - 90% భారతీయ స్టార్టప్‌లు మొదటి ఐదు సంవత్సరాలలోపు మూసివేయబడుతున్నాయని. 8 శాతం మాత్రమే దశాబ్దం దాటి మనుగడ సాగిస్తున్నాయి అని పరిశ్రమ డేటా వెల్లడిస్తుంది. ఈ వైఫల్యాల మూల కారణాలపై ఇటీవల లోతైన పరిశోధన క్లిష్టమైన సర్వే, నిజ నిర్ధారణ కమిటీలు, నిర్లక్ష్యం చేయబడిన ప్రాథమికాలను వెల్లడిస్తుంది. ఉత్పత్తి మార్కెట్ ఫిట్ లేకపోవడం, అనేక స్టార్టప్‌లు తమ సమర్పణలను నిజమైన మార్కెట్ అవసరాలకు సమలేఖనం చేయడంలో విఫలమవుతాయి. వినూత్న ఆలోచనలు తరచుగా తమ సమయానికి చాలా ముందుండటం లేదా లక్ష్య జనాభాకు అసంబద్ధంగా ఉండటం ద్వారా మార్క్‌ను కోల్పోతాయి. పేలవమైన ఆర్థిక ప్రణాళిక, అసమర్థమైన నగదు ప్రవాహ నిర్వహణ, ప్రారంభ దశ ఆదాయ అంచనాలలో అతిగా చూపించడం, ఆశావాదం స్థిరమైన కార్యకలాపాలకు దారితీస్తాయి. అసమర్థ నాయకత్వం, కోర్ టీంలో సఖ్యత లేకపోవడం, ఆలోచనల్లో సారూప్యత లేకపోవడం, బృంద సంఘర్షణలు, వ్యవస్థాపకులు తరచుగా నిర్ణయం తీసుకోవడంలో ఇబ్బందిపడుతున్నారు. స్టార్టప్ ప్రధాన భాగాన్ని బలహీనపరుస్తున్నారు. తగినంత నిధులు లేకపోవడం లేదా తప్పుదారి పట్టించడం, స్టార్టప్‌లు తగినంత మూలధనాన్ని సేకరించడం లేదా నిధులను దుర్వినియోగం చేయడం వలన అకాల స్కేలింగ్ లేదా కార్యాచరణ విచ్ఛిన్నం సంభవిస్తాయి. బలహీనమైన మార్కెటింగ్, కస్టమర్ సముపార్జన వ్యూహా లు, బలమైన బ్రాండింగ్, లక్షిత ప్రచారం లేకుండా అనేక స్టార్టప్‌లు పోటీ మార్కెట్లలో పట్టు సాధించడంలో విఫలమవుతాయి. నియంత్రణ, సమ్మతి సవాళ్లు, నిపుణుల మార్గదర్శకత్వం లేకుండా భారతదేశం సంక్లిష్టమైన చట్టపరమైన దృశ్యాన్ని నావిగేట్ చేయడం తరచుగా వైఫల్యాలకు దారితీస్తుంది. సాంకేతికత ఉత్పత్తి, అభివృద్ధి సమస్యలు, సాంకేతిక నైపుణ్యం లేకపోవడం, పేలవమైన స్కేబిలిటీ తరచుగా ఉత్పత్తి విశ్వసనీయతను అలాగే వినియోగదారు సంతృప్తిని దెబ్బతీస్తాయి. సరికాని స్కేలింగ్ వ్యూహాలు, స్థిరమైన కార్యాచరణ పునాది లేకుండా చాలా వేగంగా లేదా చాలా నెమ్మదిగా స్కేలింగ్ చేయడం వల్ల అవకాశాలు లేదా ఆర్థిక ఇబ్బందులకు దారితీస్తుంది. కస్టమర్ ఫీడ్ బ్యాక్‌ను నిర్లక్ష్యం చేయడం, వినియోగదారు ఇన్‌పుట్‌ను విస్మరించడం, ఫీడ్ బ్యాక్ ఆధారంగా పునరావృతం చేయడంలో విఫలమవడం నిష్క్రమణ, గందరగోళానికి దారితీస్తుంది. తీవ్రమైన మార్కెట్ పోటీ, తమను తాము వేరు చేసుకోలేని స్టార్టప్‌లు బాగా నిధులు సమకూర్చుకున్న లేదా మరింత వినూత్నమైన పోటీదారులకు నష్టపోతాయి. పేలవమైన నియామకం, బృంద నిర్మాణం, బలహీనమైన టీం డైనమిక్స్, అస్పష్టమైన పాత్రలు తక్కువ ధైర్యం, అసమర్థతకు దారితీస్తాయి. మార్కెట్ సామర్థ్యాన్ని తప్పుగా అంచనా వేయడం, సమగ్ర పరిశోధన లేకుండా అతిగా సంతృప్త లేదా తక్కువ డిమాండ్ ఉన్న మార్కెట్లలోకి ప్రవేశించడం వల్ల పనితీరు తగ్గడం వలన నిష్క్రమణ జరుగుతుంది. భారతదేశం ఫ్లిప్‌కార్ట్, జొమాటో, పెటిఎం వంటి యునికార్న్‌ల విజయగాథలు ఉన్నప్పటికీ అధిక వైఫల్య రేటు వాస్తవిక ప్రణాళిక, క్రమశిక్షణతో కూడిన అమలు, నిరంతర మార్కెట్ తక్షణ అవసరాన్ని హైలైట్ చేస్తుంది. ఔత్సాహిక వ్యవస్థాపకులకు సందేశం స్పష్టంగా ఉంది. ఆవిష్కరణ మార్కెట్ వాస్తవాలపై ఆధారపడి ఉండాలి. బలమైన నాయకత్వం ద్వారా మద్దతు ఇవ్వాలి. అలాగే దృఢమైన ఆర్థిక కార్యాచరణ వ్యూహాలపై నిర్మించబడాలి. స్వభావ రీత్యా భారతీయులు రిస్క్ తీసుకోవడానికి ఇష్టపడనివారు, స్వార్థపరులు, దురాశపరులు. ఇలాంటి లక్షణాలు కొత్త వెంచర్‌కు అసురక్షిత వాతావరణాన్ని సృష్టిస్తాయి. వాస్తవానికి బ్యాంకులు, ప్రైవేట్ పెట్టుబడిదారుల నుంచి నిధులు పొందడం ఒక సమస్య. ప్రభుత్వ మద్దతు కేవలం ప్రచారం తప్ప ఆచరణలో శూన్యం. కొత్త ఆలోచనలు ప్రోత్సహించడానికి ఎటువంటి వ్యవస్థ లేదు. భారతీయ ప్రజలు కొత్త ఉత్పత్తులను అంగీకరించరు. స్టార్టప్‌ల వైపు నుండి, ఇందులో పాల్గొన్న వ్యక్తులు వారు అందించే దానికంటే డబ్బుపై ఎక్కువ శ్రద్ధ వహిస్తారు. పని ప్రపంచ ప్రమాణాలకు అనుగుణంగా ఉండదు. పని సంస్కృతి చెత్తగా ఉంటుంది, కంపెనీ పట్ల విధేయత లేదు. వ్యవస్థాపకుడు ఉద్యోగుల పట్ల, ఉద్యోగులు యజమాని పట్ల విధేయత చూపరు. క్లుప్తంగా చెప్పాలంటే, భారతదేశానికి మెదడు లేదు, శక్తి లేదు, పర్యావరణం లేదు లేదా కొత్త ఆలోచనలను పెంపొందించడానికి వాటిని లాభదాయక వ్యాపారాలుగా మార్చడానికి డబ్బు లేదు.

# ట్రంప్ దెబ్బకు ఫలితాలు తారుమారు



ట్రంప్ దురుసు వ్యాఖ్యల ప్రభావం అమెరికాపై మాత్రమే కాదు, ఇతర దేశాల మీద కూడా కనబడుతోంది. తాజాగా జరిగిన కెనడా, ఆస్ట్రేలియా ఎన్నికలను ఇందుకు ఉదాహరణగా చెప్పుకోవచ్చు. కెనడా పార్లమెంటు ఎన్నికల్లో లిబరల్ పార్టీ తిరిగి అధికారాన్ని చేజిక్కించుకుంటుందని ఎవరూ కలలో కూడా ఊహించలేదు. ఎందుకంటే, ఇటీవలే పదవినుంచి దిగిపోయిన జస్టిన్ ట్రూడో ఆ పార్టీకి చేసిన నష్టం అంతాఇంతా కాదు. కోరి ఇండియాతో కయ్యానికి కాలు దువ్వి, సిక్కు ఉగ్రవాదులకు వత్తాసు పలుకుతూ స్వజాతీయులైన కెనడియన్లలో కావలసినంత అప్రదిష్టను మూటగట్టుకున్నారు. జనవరి తొలివారంలో ఆయన రాజీనామా చేసేనాటికి విపక్ష కన్జర్వేటివ్ పార్టీకంటే అధికార లిబరల్ పార్టీ 20 పాయింట్లు వెనకబడి ఉంది. జనవరి మూడో వారంలో ట్రంప్ అమెరికా అధ్యక్షుడిగా ప్రమాణ స్వీకారం చేశాక, కెనడాలో వెంటవెంటనే మార్పు లు చోటుచేసుకున్నాయి. ఇరుగుపొరుగు దేశాలతో స్నేహభావంతో మెలగాలనే ఇంగితం లేని అగ్రరాజ్యాధినేత కెనడా, మెక్సికో వంటి దేశాలతో తెగతెంపులు చేసుకునేందుకే ప్రయత్నించారు. అది చాలదన్నట్లు కెనడియన్ల మనోభావాలు దెబ్బతినేలా వాచాలత్వం ప్రదర్శించారు. కెనడాపై అధిక సుంకాలు విధించడమే కాదు. అమెరికాలో కెనడా 51వ రాష్ట్రం అవుతుందంటూ పదేపదే ఆయన చేసిన వ్యాఖ్యలు కెనడియన్లలో జాతీయ భావాన్ని రెచ్చగొట్టాయి.తమ ఉనికినే ప్రశ్నించేలా ట్రంప్ మహాశయుడు చేస్తున్న వ్యాఖ్యలు వారిని ఒక్కతాటిపై నిలిచేలా చేశాయి. అదే సమయంలో లిబరల్ పార్టీ పగ్గాలు చేపట్టిన మార్క్ కార్నీ ఈ పరిస్థితిని అనుకూలంగా మార్చుకోవడంలో నూటికి నూరు శాతం విజయం సాధించారు. ట్రంప్‌ను తీవ్రంగా వ్యతిరేకించడం ద్వారా, ఎన్నికల సభలలో ట్రంప్ వ్యాఖ్యలను ఎండగట్టడం ద్వారా మెజారిటీ ఓటర్ల మనసు గెలుచుకున్నారు.

మన దేశాన్ని విచ్ఛిన్నం చేయడం ద్వారా తన అధీనంలోకి తెచ్చుకునేందుకు ట్రంప్ ప్రయత్నిస్తున్నారంటూ ఆయన చేసిన ఎన్నికల ప్రసంగాలు ఓటర్లలో ఆలోచన రేకెత్తించాయి. ఇదే పని కన్జర్వేటివ్ నేతలు చేయలేకపోయారు. ఫలితంగా మెజారిటీకి కేవలం మూడు సీట్లు తక్కువగా 169 సీట్లు గెలుచుకుని లిబరల్ పార్టీ తిరిగి అధికారాన్ని చేజిక్కించుకుంది. మూడు నెలల ముందు కార్నీ కేవలం మాజీ సెంట్రల్ బ్యాంకర్ మాత్రమే. రాజకీయాలలో ఎలాంటి అనుభవం లేని ఆయన మూడు నెలలు తిరిగేసరికి ప్రధాని కాబోతున్నారంటే అందుకు పరోక్షంగా డొనాల్డ్ ట్రంప్ కారణమని చెప్పక తప్పదు. విచిత్రంగా కెనడా ఎన్నికల తర్వాత ఐదు రోజులకు జరిగిన ఆస్ట్రేలియా ఎన్నికల్లోనూ ఇదే పరిస్థితి పునరావృతమైంది. ట్రంప్ సుంకాల విధానమే ఆస్ట్రేలియా లోనూ అధికార లిబరల్ పార్టీకి మరొకసారి అందలం కట్టబెట్టేందుకు పరోక్షంగా కారణమైంది. కెనడాపై ట్రంప్ పది శాతం సుంకాలు విధించారు. అమెరికా వైఖరిని అప్పట్లోనే ప్రధాని అల్బనీస్ తీవ్రంగా ఖండించారు. కాగా, ట్రంప్ బాటలో నడుస్తానని, ప్రభుత్వ వ్యయంలో కోత విధించి, ఉద్యోగాల సంఖ్య కుదిస్తానని ప్రకటించిన విపక్ష లిబరల్ నేషనల్ పార్టీ అగ్రనేత పీటర్ క్రెయిగ్ డటన్ ఎన్నికల్లో బొక్కబోర్లా పడగా, ఎవరినీ అనుసరించబోమనీ, విలువలకు అనుగుణంగానే పాలన కొనసాగిస్తానని నమ్మబలికిన ప్రస్తుత ప్రధాని అల్బనీస్ మరోసారి లిబరల్ పార్టీని అధికారంలోకి తీసుకువచ్చారు. గత రెండు దశాబ్దాలలో ఆస్ట్రేలియాలో రెండోసారి ఎన్నికల్లో గెలిచిన తొలి ప్రధానిగా ఆయన రికార్డు సృష్టించారు. వాస్తవానికి ట్రంప్ ప్రమాణ స్వీకారానికి ముందువరకూ ఆస్ట్రేలియాలో ఈసారి విపక్ష కన్జర్వేటివ్ పార్టీదే విజయమని అందరూ ఊహించారు. కానీ కెనడాలో మాదిరిగానే ఇక్కడ కూడా ఈ మూడు నెలల్లోనే పరిస్థితులు మారి, అధికార పార్టీవైపు జనం మొగ్గు చూపడం విచిత్రం. ఇరు దేశాల్లోనూ విపక్ష నేతలు ట్రంప్ విధానాలకు వత్తాసు పలికి, పరాజయాన్ని మూటగట్టుకోగా, ట్రంప్ విధానాలను ఎండగట్టడం ద్వారా అధికార పార్టీలు లాభపడ్డాయని చెప్పవచ్చు. ఇరు దేశాల్లోనూ ట్రంప్ సుంకాల బెదిరింపుల పట్ల యువ ఓటర్లలో తీవ్ర వ్యతిరేకత కనిపించడం మరో ముఖ్యమైన విషయం. ప్రపంచ దేశాలలో అమెరికా పట్ల పెరుగుతున్న వ్యతిరేకతకు తాజాగా జరిగిన కెనడా, ఆస్ట్రేలియా ఎన్నికలే ఉదాహరణ. భవిష్యత్తులోనూ ఇలాంటి ఫలితాలే మరిన్ని దేశాలలోనూ ద్యోతకమయ్యే అవకాశం ఉంది. ఇప్పటికే భారత్ సహా ఇతర ఆసియా దేశాలను కలుపుకుని అమెరికాకు దీటుగా వాణిజ్య బంధాన్ని బలోపేతం చేసుకునే ప్రయత్నాలను చైనా మొదలుపెట్టడం గమనార్హం. శత్రువుకు శత్రువు మనకు మిత్రుడనే నానుడి అమెరికా విషయంలో నిజమవుతోంది.. అదే విచిత్రం!